# సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 9 జూలై 2024 | పేజీలు : 12


# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- హరితహారం ఇక వనమహోత్సవం
- వనమహోత్సవంలో మొక్కలు నాటేందుకు సిద్ధం కావాలి
- అధికారులు సమయ పాలన పాటించాలి
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జులై 08)ః ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు.

మిగతా 3లో

# గత ప్రభుత్వం వల్లే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం

- వికారాబాద్ ప్రాంతానికి ఇండస్ట్రీస్ తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తా
- మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా
- తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



ధారూర్ మేజర్ న్యూస్ జూలై 8): మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్ లో మండల ప్రజా పరిషత్ పాలకవర్గ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావలసిన నిధులు రాలేవు అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం ఏదైతే ఉండే నో ఆ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించిందన్నారు. తిరిగి కుదుట పడాలంటే ఒక సంవత్సరం సమయం పడుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ధారూర్ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కోట్ పల్లి,సర్పన్ పల్లి,లక్మాపూర్, ప్రాజెక్టుల అభివృద్ధికి కొత్త ఏజెన్సీకి ఇచ్చి అభివృద్ధి చేస్తామని ఏజెన్సీ వారు అపాయింట్ చేసి ఇరిగేషన్ కు సంబంధించిన ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో అన్నిటినీ బాగు చేస్తామని తెలిపారు. వర్షాలు పడి ప్రాజెక్టులు నిండాలని నీళ్ల సదుపాయం కలగాలని కోట్ పల్లి ప్రాజెక్ట్ కు 110 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందని అన్నారు.మీరు ఇచ్చిన అవకాశాన్ని నా అనుభవంతో ధారూర్ మండలాన్నే కాకుండా వికారాబాద్ ను ఐదు సంవత్సరాలలో రూపురేఖలు మారుస్తామని అభివృద్ధి చేస్తామని అన్నారు. 10 సంవత్సరాల నుండి ఎంప్లాయ్మెంట్ లేదు నిరుద్యోగులు కూడా చాలామంది ఉన్నారు.ఉపాధి హామీ పథకం పనికి పోయి పని చేసే పరిస్థితి ఉన్నది కాబట్టి ఇప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి రెండు లక్షల ఉద్యోగాలు యాడాది లోపే ఇస్తామని చెప్పడం జరిగిదన్నారు.

మిగతా 3లో

రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్

# చైర్మన్‌గా చల్లా నర్సింహ్మారెడ్డి

- సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించిన డీసీసీ
- రోజంతా బిజీబిజీగా గడిపిన నర్సింహ్మారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 08) : తెలంగాణ స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ సంస్థ చైర్మన్‌గా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల చల్ల నరసింహ రెడ్డి సోమవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా... మెహిధి పట్నంలోని టీయూఎఫ్‌డీసీ ఆఫీస్‌లో ఆ సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఏఎస్ ఆఫీసర్ ధనకిషోర్ చల్లాకు శుభా కాంక్షలు తెలియ జేసారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ మెంబెర్ సంకెపల్లి సుధీర్ రెడ్డి,

మిగతా 2లో





డెంగ్యూ, మలేరియా వ్యాధులు

# ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

★ వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మేజర్ న్యూస్ (జూలై 08)ః డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా నిరోధించేందుకు మంచి త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా, ఎక్కడ కూడా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల తోపాటు వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎఎన్ఎంలు తరచుగా వసతి గృహాలు, పాఠశాలల వంట గదులను సందర్శించి తగు సూచనలు చేయాలని ఆయన తెలిపారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేసేందుకు చర్యలు తీసుకునేలా మున్సిపల్, పంచాయతీల ప్రత్యేక అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

మిగతా 2లో

# సిటీ సెంటర్‌లో ఘనంగా వైయస్ఆర్ 75వ జయంతి వేడుకలు

కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చల్లా నర్సింహ్మారెడ్డి





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 08) : జననేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి. సిటీ సెంటర్ చౌరస్తాలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో పాటు తెలంగాణ రవాణా మరియు సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి, కెవిపి రామచంద్ర రావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బలమూరు వెంకట్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్ని వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

మిగతా 2లో

సూర్య

మంగళవారం
9 జూలై 2024

# పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వైఎస్ఆర్ : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 8) : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పేద ప్రజల గుండెల్లో చరగని ముద్ర వేశారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా సోమ వారం షాబాద్ చౌరస్తాలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్ర హానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి రెండుసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికి చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని, వైఎస్ఆర్ ప్రభుత్వ హయంలో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతులకు ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ, 104,108



అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కిందన్నారు. దేశం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని ఈసందర్భంగా గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల సోసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ గుండాల రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ప్రభాకర్, జనార్ధన్, మాణిక్యం, నరేందర్, అనీప్ తదితరులు ఉన్నారు.

# వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి

**– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ – ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు**





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూలై 08) : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మైనార్టీ నాయకులు ఇబ్రహీంల ఆధ్వర్యంలో షాద్‌నగర్ ముఖ్యకూడలిలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ముఖ్యకూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశారన్నారు. నిరుపేదల గుండెల్లో గూడుకట్టుకున్న గొప్ప మహానుభావుడు వైఎస్సార్ అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని, గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని వివరించారు. పేద ప్రజల యొక్క సమస్యలను గుర్తించిన నాయకుడిగా 104, 108 అంబులెన్స్, ఆరోగ్య శ్రీ వంటి పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి అని, నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే వైఎస్ రాజశేక ర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని తెలిపారు. వైఎస్ ఆశ యాలు కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని, ఆయన ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య యాదవ్, బాల్‌రాజ్‌గౌడ్, చెంది తిరుపతి రెడ్డి, బాబర్ ఖాన్, రఘు నాయక్, చల్లా శ్రీకాంత్ రెడ్డి, అందె మోహన్, జమృద్‌ఖాన్, అగ్గనూరు విశ్వం, ముభారక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



నందిగామ, మేజర్ న్యూస్ ( జూలై 08): నందిగామ మండల కేంద్రంలోని పాత జాతీయరహదారి నుండి బైపాస్ రోడ్డు వరకు వున్న సిసి రోడ్డుపై రోడ్డు ప్రమాదాల నివారణకు వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం యువకులు స్థానిక పంచాయతీ కార్యదర్శికి సర్కిల్ ఇన్ స్పెక్టర్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పీడ్ బ్రేకర్లు లేక ఎదురవుతున్న ఇబ్బందులను కార్యదర్శికి, సి.ఐ కి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు కావలి మల్లేష్, మిట్టు రాము, ఇక్బాల్, మంగలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్

# చైర్మన్‌గా చల్లా నర్సింహ్మారెడ్డి



***మొదటిపేజీ తరువాయి...*** టీఎస్‌టీ ఎస్‌డీసీ చైర్మన్ మన్నే సతీష్ మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మీర్‌పేట్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ బాలమణి, చల్లా ప్రభాకర్, ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి, కీసరి యాదిరెడ్డి, సుభాష్ రెడ్డి, విజయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిటీ సెంటర్‌లో ఘనంగా వైయస్ఆర్ 75వ జయంతి వేడుకలు

***మొదటిపేజీ తరువాయి...*** ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చల్లా బాల్ రెడ్డి, జెడ్పిటిసి నిమ్మల వెంకటేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్లు కృష్ణ, విజయ భాస్కర్ రెడ్డి, సురేష్ గౌడ్, పైల శేఖర్ రెడ్డి, సోషల్ మీడియా సిద్దేశ్వర చారి, మంకాళి యాదయ్య, రాజ్ కుమార్, అజయ్, కాల కుమార్, కే సంతోష్, సైదులు, పరశురాం, విజయ్ రెడ్డి సుభాష్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.మందమల్లమ్మ చౌరస్తాలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం నాడు మందమల్లమ్మ చౌరస్తాలో సోమవారం నాడు చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా చైర్మన్ పర్సన్ తీగల అనిత రెడ్డి , మాజీ ఎంపీటీసీ సిద్ధాల దశరథ్ సురేందర్ రెడ్డి పైల శేఖర్ రెడ్డి, కీసరి యాదిరెడ్డి మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు కే పద్మ , మహిళా నాయకురాలు అరుణ, మంకాళి యాదయ్య, రాజ్ కుమార్, అజయ్, కాల కుమార్, కే సంతోష్, సైదులు, పరశురాం,విజయ్ రెడ్డి సుభాష్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియా వ్యాధులు

# ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

***మొదటిపేజీ తరువాయి...*** గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను వైద్య సిబ్బంది సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అదేవిధంగా మందులను కూడా సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా ఉత్తర్వులు జారీచేయాలని డీఈవోకు సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, వైద్య, ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్ అమర్ సింగ్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వాన్ కుమార్, డిఇఓ రేణుక దేవి, ఎస్సీ, బీసీ, మైనార్టీ శాఖల అధికారులు మల్లేష్ , ఉపేందర్, హనుమంతరావు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




మాడ్గుల, మేజర్ న్యూస్ ( జూలై 08): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలోని సెయింట్ గైతాన్ ఉన్నతపాఠశాల 2009–10 ఎస్సెస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులంతా పాఠశాల అవరణకు చేరుకొని తమ ఉన్నతికి కారణమైన గురువులు ప్రతాప్, జైచంద్రారెడ్డి, చంద్రారెడ్డి, లింగస్వామి, రవీందర్, లక్ష్మయ్య, ఫ్రాన్సిస్, ఇన్నారెడ్డిలకు పూర్వ విద్యార్థులంతా పాదపూజ చేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తమ పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకిచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు తుమ్మేటి వెంకట్ రెడ్డి**



మాడ్గుల, మేజర్ న్యూస్ ( జూలై 08): ఎన్నికలకు ముందు రైతులకిచ్చిన హామిలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలుచేసి అన్నదాతల సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని భారతీయజనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు, బిజెపి మెదక్ జిల్లా ఇంచార్జ్ తుమ్మేటి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో అధికారం చేపట్టి ఆరునెలలు గడిచినా నేటికి రైతులకు రైతుభరోసా ఇవ్వకుండ ఆందోళనకు గురిచేయడంతో పాటు గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ ను రద్దుచేస్తామని నమ్మబలికి నేటికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ప్రభుత్వ ఉదాసీనతకు నిదర్శనంగా నిలుస్తున్నట్లు ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు రైతులకిచ్చిన హామిలను రాష్ట్రప్రభుత్వం వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్రకమిటి పిలుపు మేరకు సోమవారం బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గజ్జె నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు, బిజెపి మెదక్ జిల్లా ఇంచార్జ్ తుమ్మేటి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నట్లు దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను, ఎటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సునిల్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డమోని జంగయ్య యాదవ్,బిజెపి మండల బిజెపి అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, కిసాన్ మోర్చా మాడ్గుల మండల అధ్యక్షులు గజ్జె నిరంజన్ గౌడ్, సీనియర్ నాయకులు సూదిని శివరాం రెడ్డి,బిజెపి ఎస్సి మోర్చ ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి మధు, బిజెపి మోర్చాల నాయకులు మట్ట యాదయ్య, పోలే శివ, కె.అంజి, కె.శివ పాల్గొన్నారు.

# రుణమాఫీ కోసం వినతి పత్రం అందజేత



షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 08) :రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణ మాఫీ, రైతు భరోసా,పంట బీమా మరియు కౌలు రైతులకు సంవత్సరాని పదిహేను వేల రూపాయలు ఆర్థిక సాయం వెంటనే అమలు చేయాలని బీజేపీ షాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రవి గౌడ్ అధ్వర్యం నేడు మండల తహసీల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది, కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాము,బర్క శ్రీశైలం, క్యామ నారాయణ, ఉమ్మేతల రమేష్, రాజేష్,లంబడి రాజు,వినయ్,పుడూర్ రమేష్,మహేందర్,ప్రశాంత్ ,రమేశ్ లు పాల్గొన్నారు

# గత ప్రభుత్వం వల్లే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం



మండల ప్రజా పరిషత్ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం.

**మొదటిపేజీ తరువాయి...** ఇప్పటి వరకే 30 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని 1,70,000 ఉద్యోగాలు అతి తొందరగా నియమించడం జరుగుతుందని రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని రెండు లక్షల ఉద్యోగాలు సరిపోవు మరి ఏం చేయాలని అన్నారు. మనం కూడా వికారాబాద్ ప్రాంతానికి ఇండస్ట్రీస్ తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోట్ పల్లి ప్రాజెక్టుకు 110 కోట్ల రూపాయలతో టూరిజం ఏర్పాటు కోసం పెట్టడం జరిగిందని ఎంప్లాయ్మెంట్ క్రియేట్ చేయాలని ఉద్దేశంతో నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే అనంతగిరి హిల్స్ అందరికీ తెలుసు ఈ రాష్ట్రంలోనే పేరు ప్రాఖ్యాతలుగాంచిన అనంతగిరి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఉంది అని ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు వచ్చి పవర్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని 500 కోట్ల తో అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగిందని 3000 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని తెలపడం జరిగిందని ఎవరినో ఒకరిని ముఖ్యమంత్రి ద్వారా నిర్ణయం తీసుకొని నియమించి ఒక్క చెట్టు కూడా అనంతగిరిలో తొలగించకుండా ఈకో టూరిజం ఏర్పాటు చేసి సదుపాయాలు కల్పిస్తామని రిసార్ట్స్ ఏర్పాటు చేస్తామని 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని అన్నారు. 10 సంవత్సరాల నుండి ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ రోడ్లు నిర్మాణం జరగలేదని అప్పుడు నేను మంత్రిగా పనిచేసినప్పుడే వేసిన రోడ్లు ఇప్పటివరకు ఉన్నాయని అన్నారు. ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ 4500 కోట్ల రూపాయలు తీసుకోవడం జరిగిందని వెంటనే రోడ్లు బాగు చేసుకుందామని తర్వాత ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ఎమ్మెల్యే ఫండ్స్ గాని స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ గాని తీసుకొని రోడ్ల నిర్మాణం చేపడతామని 2001-2006. వరకు నేను కూడా ఎంపీపీగా మర్పల్లి నుండి పనిచేయడం జరిగిందని అప్పుడు యాడాదికి మూడు నుండి నాలుగు కోట్ల రూపాయలు వస్తుండేవని గత ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదు.పాత ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా 73,74,ఆర్టికల్ ఏదైతే ఉందో దాన్ని పట్టించుకోలేదని అన్నారు. ఎంపీపీ,జడ్పిటిసి, ఎంపీటీసీల పదవి అయిపోయిన కూడా కొత్త బాడీ వచ్చేదాకా మీరే మా ఎంపీపీగా జెడ్పిటిసి గా ఎంపీటీసీలుగా అనే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అన్ని మీ చేతులతోనే చేయించడం జరుగుతుందని ఎల్లవేళల సహకారం తప్పకుండా ఉంటుందని వాగ్దానం చేస్తూ ఇక్కడి మహిళ ప్రజా ప్రతినిధులను చూస్తే చాలా సంతోషంగా ఉందని లోకల్ బాడీ లాలో 50 శాతం మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ మేనిఫెస్టో కానీ రైతు రుణమాఫీ పై లక్ష్మీనరసింహస్వామి పై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ఒట్టేసి చెప్పిండు ఆగస్టు 15 కల్లా రెండు లక్షల రుణమాఫీ అమలు జరుగుతుందని అన్నారు. 6 గ్యారంటీలలో కొన్ని అయినవి కొన్ని కాలేవు ఆగస్టు సెప్టెంబర్ కల్లా ఆరు గ్యారంటీలలో సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి అందించే విధంగా ప్రయత్నం చేస్తానని మహిళలకు ఇంటి యజమానులకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పినం కానీ ఇవ్వకపోవడానికి కారణం ఆర్థిక సంక్షోభం ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం ఉన్నది కాబట్టి అందించడం లేదు అందించాలంటే ఇంకొక ఆరు నెలల నుండి 8 నెలల సమయం పడుతుందని అందరికీ అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.మీ గ్రామాలలోకి వచ్చి మీ గ్రామాలలో ఉన్న దేవుళ్ళ మీద ఒట్టేసి ఆరు గ్యారంటీలు మీ ఇంటి వద్దకు తీసుకువచ్చే బాధ్యత నాదే అని అన్నారు. ధారూర్ మండలానికి మంచి అధికారులు ఉన్నారు. తాహాసిల్దార్ గాని ఎంపీడీవో గాని ఎంపీ ఓ గాని ఎంఈఓ గాని ఏపీఓ సురేష్ గానీ మంచి అధికారులు ఈ మండలంలో ఉన్నారు.ఇవాళ నుండి అధికారులకు నా సూచన ఒక్కటే ఎవరైనా రైతులు గాని ప్రజలు గాని వారి పనుల మీద మీ కార్యాలయముకు వస్తే కోపంగా మాట్లాడకుండా విసుగు చెందకుండా వాళ్ల సమస్యలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించాలని మీ పరిధిలో సమస్య పరిష్కారం కానీ ఎడల మా పేరు చెప్పి మా వద్దకు పంపించండి తప్పకుండా పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ధారూర్ మండలంలో చాలామంది పేదవారు ఉన్నారు.రాష్ట్రంలో వికారాబాద్ తాండూర్ పరిగి నియోజకవర్గాలలో చాలా వెనుకబడిన ప్రజలు ఉన్నారు వారికి అన్ని విధాలుగా సహకారం గా ఉండాలని అధికారులు అందరికీ సూచిస్తూ..అలాగే సీఐ గాని ఎస్ఐ గాని నా సూచన ఒక్కటే మీ దగ్గరకు వచ్చిన వాళ్లకు ఒకరికి అన్యాయం మరొకరికి న్యాయం చేయకుండా సమన్యాయం చేయాలని సూచించారు.అభివృద్ధి విషయంలోపల నా ఆలోచన ప్రకారం అన్ని చేసి పెడుతున్న ఐదు సంవత్సరాల లోపల వికారాబాద్ నియోజకవర్గానికి 3000 కోట్ల రూపాయలతో అభివృద్ధి తప్పకుండా అభివృద్ధి చేస్తానని అన్నారు.మాజీ జడ్పిటిసి పట్లొళ్ల రాములు, మాజీ ఎంపీపీ జె,విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కే,సుజాత వేణుగోపాల్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ విజయ్ నాయక్,ఎంపీడీవో నర్సింలు,తహసిల్దార్ షాజిదా బేగం,ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



**మొదటిపేజీ తరువాయి...** సోమవారం ప్రజావాణి మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, సంక్షేమ అధికారి కృష్ణా రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో (124) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం జిల్లా అధికారుల తో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వనమహోత్సవం క్రింద అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడానికి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. గ్రామీణ గ్రామ పంచాయతీ,మున్సిపల్,జీహెచ్ఎంసి నర్సరీలలో మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమం అధికారులు చేపట్టాలన్నారు. జిల్లా కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని త్వరలో అమలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మేడ్చల్ తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

● గిర్మాపూర్ నివాసిని బసురాది ఉమ ● కలెక్టరేట్‌లో వినతి పత్రం దాఖలు ● ఎస్. వో. సీ లెటర్ ఉండటం వల్లే చేశాంః తహసిల్దార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 08)ః మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం గిర్మాపూర్ గ్రామం సర్వే నెంబర్ : 41 లోని బసురాది బాలయ్య (తండ్రి బసురాధి వీరయ్య) కు చెందిన 8 గంటల భూమిని మేడ్చల్ తహసీల్దార్ శైలజ ముగ్గురు వారసులకు సమానంగా విరాసత్ చేయకుండా కేవలం ఇద్దరు వారసులు బసురాది వీరేష్, బసురాది కళావతి (భర్త కృష్ణ ) లకుమాత్రమే పట్టా చేశారని, అదే సర్వే నెంబర్ లోని మరో వారసురాలునైన నా పేర నా వాటాను విరాసత్ చేయలేదని బసురాది ఉమ ( భర్త మల్లేష్ ) ఆరోపించారు. సోమవారం ఆమె ఈ విషయమై జిల్లా కలెక్టరేట్ లో (ఇన్వర్డ్ సెక్షన్ లో) ఫిర్యాదు దాఖలు చేసుకున్నారు. అనంతరం ఆమె పత్రికలకు వివరాలు వెల్లడిస్తూ, దీనిపై మేడ్చల్ తహసిల్దార్ ను కలిసి అడుగగా మిస్టేక్ జరిగిందనీ, దీనిపై కోర్టుకు వెళ్ళండని నిర్లక్ష్యంగా సలహా ఇచ్చారని ఉమ ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వంగా నాకు రావలసిన భూమిని రాకుండా చేసి, కోర్టుకు వెళ్ళమని చెప్పటం ఎంతవరకు సమంజసమని ఆమె పేర్కొంటూ, నేను ఒంటరి మహిళనని, కోర్టుల చుట్టూ తిరుగలేనని ఉమ అన్నారు. తహసిల్ధారు చేసిన తప్పుకు నేను అన్యాయమై పోయానని, అందువల్ల సదరు తహసిల్దార్‌పై చర్యలు తీసుకుని, నాకు న్యాయం చేయాలని బసురాది ఉమ తన వినతి పత్రంలో కలెక్టర్ ను అభ్యర్థించారు.

**ఆమె భర్త ఎన్.వో.సీ ఇచ్చారు ః తహసీల్దార్**

ఈ విషయం పై మేడ్చల్ తహసిల్దార్ శైలజ ను వివరణ కోరగా, బసురాది ఉమ భర్త మల్లేష్ ఇచ్చిన నో అబ్జెక్షన్ పత్రాన్ని వారి అన్నదమ్ములు సబ్మిట్ చేయటం వల్లనే వారికి విరాసత్ చేశామని చెప్పారు. అలాగే, సాక్షుల సంతకాలు కూడా ఉన్నాయన్నారు. ఇప్పటికీ వారి భూములు వాళ్ళ వద్దే ఉన్నాయని, అందుకే కోర్టుకు వెళ్లి ఆర్డర్స్ తెచ్చుకుంటే వారి భూమిని వారికి చేస్తామని కూడా తహసిల్దార్ వివరించారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్ : మాజీ సర్పంచ్ దుద్దు సంజీవ రావు

● ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయిన ఏకైక ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ● ఘనంగా డబిల్ పూర్‌లో వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 7) :బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా నాయకుడు, తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు, దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని డబిల్ పూర్ మాజీ సర్పంచ్ సంజీవ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఘ్నేశ్వర్ రెడ్డిలు అన్నారు. సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా మేడ్చల్ మండలంలోని డబిల్ పూర్ గ్రామంలో గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి డబిల్ పూర్ మాజీ సర్పంచ్ సంజీవ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఘ్నేశ్వర్ రెడ్డిల అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా నాయకుడు, తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా గెలిచి మొదటి సంతకం రైతులకు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. బతికి ఉన్నంతకాలం ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ కార్డు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, 108, 102, 104 అంబులెన్స్‌ల ద్వారా లక్షల మంది ప్రాణాలను కాపాడిన ఏకైక నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. వికలాంగులకు రూ.3000 ఫెన్షన్, విద్యార్థులకు ఫీజు రీయింబర్మెంట్స్, కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఆటోలు, టాటా ఏసీలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు. ఇలా అనేక మందికి సేవలు చేసిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అటువంటి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయిన ఏకైక ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రూపాయి డాక్టర్‌గా గౌరవించబడ్డ ఏకైక ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి : మునిగొండ శేఖర్

● తెలుగు ప్రజల గుండెల్లో వెలుగు కిరణం ● ఉభయ తెలుగురాష్ట్రాల్లో మరువలేని గొప్ప వ్యక్తి రాజశేఖర్ రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై7): తెలుగు ప్రజల గుండెల్లో వెలుగు కిరణమై శాశ్వత స్థానాన్ని అందుకున్న మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్ కొనియాడారు. సోమవారం తన స్వగ్రామంలో పార్టీ సీనియర్ నాయకులతో, కార్యకర్తలతో కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత సీఎం విగ్రహానికి మునిగొండ శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగురాష్ట్రాల్లో ప్రజలు ఎప్పటికీ మరువలేని మహాగొప్ప వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఖద్దరు లాల్చి, మోహంలో చెరగని చిరునవ్వు, ఓదార్చేతత్వం, ఆప్యాయత, పలకరింపు, వీటన్నిటికీ ట్రేడ్మార్క్ వైయస్ రాజశేఖర్ రెడ్డిగా శేఖర్ అభివర్ణించారు. ప్రతి పేదవాడి కన్నీళ్ల అర్థం గ్రహించి అందుకు అనుగుణమైన పథకాలతో వాళ్ల బాధలన్నీ తీర్చిన కల్పవల్లిగా కొనియాడారు. డాక్టర్ కోర్సు చదివి చుట్టుపక్కల ప్రాంతాల అందరి చేత రూపాయి డాక్టర్‌గా గౌరవించబడ్డారన్నారు. ప్రజలకు ఆయన అనునిత్యం సేవచేస్తూ వారి అభిమానాన్ని పొందాలన్న తపనతో, లక్ష్యంతో డాక్టర్ వృత్తి నుండి రాజకీయ రంగంలోకి అడుగిడి ఎన్నెన్నో కష్టాల్ని, ఆటుపోట్లను, వెన్నుపోట్లను ఎదుర్కొన్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ఇచ్చిన హామీని ప్రమాణ స్వీకార సభలోనే ఉచిత విద్యుత్ ఫైల్‌పై సంతకం పెట్టి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి రైతుల జీవితాల్లో ఆనందాన్ని కురిపించారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని మునిగొండ శేఖర్ గుర్తు చేశారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి విద్యార్థుల ఎంపిక



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 08) : తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో రాష్ట్రస్థాయి నాలుగవ తరగతి విద్యార్థుల ఎంపిక పోటీలను సోమవారం ప్రారంభించారు. శామీర్‌పేట మండలం తూముకుంట పరిధిలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో వివిధ జిల్లాలలోని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు స్పోర్ట్స్ స్కూల్‌లలో నాలుగో తరగతి లో చేరుతారని నిర్వాహకులు చెప్పారు. సోమవారం కొమరం భీమ్, పెద్దపల్లి, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, అదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన బాల బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ఓఎస్ డి, వివిధ జిల్లాల పీడీలు, పీఈటీలు, కోచులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్లో 11 గంటల వరకు వర్తక వ్యాపారస్తులు నిరసన

★ సప్తగిరి కాలనిలో వినాయకుని మండపం కూల్చి వేసినందుకు




బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 08): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సప్తగిరి కాలనీ వినాయకుని మండపం అక్రమంగా కూల్చీ వేసినందుకు నిరసనగా బడంగ్పేట్ వర్తక వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ఉదయం 11 గంటల వరకు షాపులు బందు పెట్టి మద్దతు తెలిపారు.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ శ్రీ సప్తగిరి కాలనీ వినాయకుని మండపాన్ని అక్రమంగా కూల్చివేసి మండపంలో ఉన్న దేవి దేవతల ఫోటోలు జెసిబి తో ధ్వంసం చేయించిన హిందూ వ్యతిరేకుల మీద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు వారిపై కేసు నమోదు చేయనందుకు నిరసన తెలిపారు. సోమవారం బడంగ్పేట్ వర్తక వ్యాపారాలు ఉదయం11 గంటల వరకు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేయాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు వారు సానుకూలంగా స్పందించి బందు కు మద్దతు తెలపడం జరిగిందినీ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ తోపాటు కాలనీవాసులు వారందరి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ సామ సంజీవరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, 28వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ చిత్రం శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, లాలా సందీప్, సురేందర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు సంజయ్ శర్మ, బజరంగ్దళ్ నాయకులు శ్రీ కిరణ్, కాలనీవాసులు రాజు పంతులు, లక్ష్మణ్, మరియు యువమోర్చా నాయకులు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ బందును జయప్రదం చేశారు.

# సబితా ఇంద్రారెడ్డి కృషితోనే శ్రీశైలం హైవే రోడ్డుకు మరమ్మతులు : షర్ఫుద్దీన్ హమేద్...



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 08):జల్ పల్లి మున్సిపాలిటీలోని శ్రీశైలం హైవే రోడ్డు మరమ్మత్తుకు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృషితోనే మున్సిపాలిటి నిధులు ఎనిమిది లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్ అన్నారు.గతరెండు సంవత్సరాలుగా శ్రీశైలం హైవే ఎర్రకుంట రోడ్డుపై మురుగు నీరు పారుతుండడంతో రోడ్డు గుంతల మయంగా మారి, వాహనదారులకు ఇబ్బందులు కలిగి, తరచూ ట్రాఫిక్ జామ్ అవుతుందని అన్నారు.ఈ విషయం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రంగా రెడ్డి జిల్లా కలెక్టర్, జల్ పల్లి మున్సిపాలిటి కమిషనర్ తో మాట్లాడి ఎనిమిది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారన్నారు.వారం రోజులలో ఈ రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం అవుతాయని పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారన్నారు.ఈ సందర్భంగా షర్ఫుద్దీన్ హమేద్ ఎర్ర కుంట చౌరస్తా వద్ద మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత జల్ పల్లి మున్సిపాలిటీకీ మంజూరైనా



యాభై కోట్ల నిధులను రద్దు చేశారని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హెచ్ఎండిఏ ఎస్డిఎఫ్ నుండి 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి,అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు.వీటిలో కొన్ని పనులు పూర్తికాగా,మరికొన్ని పనులకు టెండర్లు అయ్యాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ నిధులను రద్దు చేశారని,జల్ పల్లి కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్ హయాంలో మంజూరైన నిధులతో పాటు ఇంకా యాభై కోట్లు కలిపి మొత్తం వంద కోట్ల నిధులు తీసుకురావాలని సవాల్ విసిరారు.లేనిచో జల్ పల్లి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ బదర్, బర్కత్ అలీ, అలీమన్సురి , ఎంఎ హుస్సేన్,మహమ్మద్ సలీం, మహ్మద్ పర్వేజ్,జావేద్, మహమ్మద్ జాబ్రీ, సాలె బాకసీర్, అజ్జు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బీజేఎంపీ మేయర్ లతాప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలు




గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 08) : సీజనల్ వ్యాధులపై బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ప్రివెన్షన్ ఈస్ బెటర్ దెన్ క్యూర్ అనే థీమ్‌తో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విష జ్వరాలకు దోమలు వాహకాలుగా ఉంటాయని, దోమలు పెరగకుండా మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజలు చెత్తను రోడ్లపై పడేయకుండా మున్సిపల్ సిబ్బందతో పాటు ప్రజలు కూడా తగు జాగ్రత్తలు వహించాలని,ప్రజలు చెత్తను రోడ్లపై పడేయకుండా ఆటోలకు ఇవ్వాలన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా పారిశుద్ధ్యానికి సహకరించాలన్నారు. మన పరిసరాలు సరిగా ఉంటేనే అంటువ్యాధులు సోకకుండా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, ఎస్‌యూఓ శ్రీనివాస్, సిహెచ్‌ఓ విమల, డాక్టర్ షర్బుద్దీన్, ఆర్‌ఓ, ఆర్‌ఐలు, సానిటరీ ఇన్‌స్పెక్టర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్, వార్డు ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు, శానిటరీ జవాన్లు, ఆశావర్కర్లు తదిత రులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

-34ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 8) ః చేవెళ్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు 34సంవత్సరాల తర్వాత బర్కల రాంరెడ్డి ఫాంహౌస్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఇన్నేళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాడు చేసిన తీపి,మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. పూర్వవిద్యార్థులకు విద్యబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులు వెంకట్‌రమణ, నరేందర్‌లను శాలువతో సన్మానించి మెమోంటోను అందజేశారు. పిల్లలను బాగా చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని పూర్వవిద్యార్థులకు సూచించారు. 10వ తరగతి పూర్తయి 34సంవత్సరాలు గడిచిందని, చదువుకున్న రోజుల్లో చేసిన మధురస్మృతులు, తీపి సంఘటనలు గుర్తు చేసుకుని చాలా ఆనందపడ్డామని, ఈ అపూర్వ కలయిక తమకు ఎంతో ఆనందనిచ్చిందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ అపూర్వ కలయిక మరుపురానిదని, ఇప్పట్నుంచి మనం రంగాల్లో ఉన్న ప్రతిరోజు ఫోన్, వాట్సాప్ గ్రూప్‌లో మాట్లాడుకుందమని, మనలో ఎవరికి ఏ సమస్య వచ్చిన అందరం ఒక్కటై పరిష్కరించుకోవాలని ప్రతిజ్ఞ చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉన్నారు.

# చెట్లు నాటడం ప్రతి ఒక్కరు భాద్యతగా తీసుకొవాలి



మణికొండ, మేజర్ న్యూస్(జులై 08)ః చెట్లు నాటడం ప్రతి ఒక్కరు భాద్యతగా తీసుకొవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. వన మహో త్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని 12వ వార్డులో గల అనంత పద్మనాభ స్వామి టెంపుల్ సర్కిల్ (కొత్త రోడ్డు) వద్ద ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చెట్లు నా టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చె ట్లు నాటి ముందుతరానికి మంచి భవిష్యత్తుకు పునాధి వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మున్సిపల్ కమి షనర్ ప్రదీప్‌కుమార్, డిఈ. దివ్యజ్యోతి, 12వ వార్డు కౌన్సిలర్ సంగం శ్వేతా కిరణ్ కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా ఎగ్గిడి సత్తయ్య



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 08): రంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా కందుకూరు గ్రామానికి చెందిన ఎగ్గిడి సత్తయ్య నియమితులయ్యారు. సోమవారం రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీల సమస్యలపై తన శక్తి మీద పోరాడుతానని సత్తయ్య ఈ సందర్భంగా తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ఓబీసీ మోర్చా నాయకులకు, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# చల్లా నరసింహారెడ్డికి శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్ న్యూస్ ( జూలై 08): తెలంగాణ స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ గా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మెహిదిపట్నం టీయుఎఫ్ ఐడీసీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కందుకూరు మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకుడు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, వీర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి, జగదీష్, మదన్ పాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గంగాపురం సుభాష్ రెడ్డి తదితరులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కారుణ్య నియామకాలు చేపట్టాలి

● కలెక్టర్ కు వీఆర్ఏ వారసుల వినతి



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు వినతి పత్రం సమర్పిస్తున్న సంఘం నాయకులు

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జులై 08): సంవత్సరాలు పై బడిన వీఆర్ఏ ల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీకాంత్ మాట్లాడుతూ, గతంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్ఏ లకు కారుణ్య నియామకాలు చేపట్టేందుకు 81, 85 జీవో ను జారీ చేసి 16.758 మంది వీఆస్ఏ లకు వారసత్వ ఉద్యోగాలను వారి అర్హతను బట్టి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తదనంతరం ఇట్టి జీవో పై కోర్టు స్టే విధించడంతో కారుణ్య నియామకాలు చేపట్టలేదని గుర్తు చేశారు. 2023, నవంబర్ 21 న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వుల ప్రకారం జీవో 81 పై స్టే ఎత్తివేయడం జరిగిందని తెలిపారు. కోర్టు స్టే ఎత్తివేసినా... ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి కారుణ్య నియామకాలు చేపట్టలేదని పేర్కొన్నారు. దీంతో 61 సంవత్సరాలు పై బడిన వయస్సు గల వారు రాష్ట్ర వ్యాప్తంగా 3.797 మంది ఉన్నారని. వయస్సుకు మించి ఆయా కార్యాలయాల్లో సేవలు అందిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి వయస్సును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3.797 మంది వీఆర్ఏ ల వారసులకు కారుణ్య నిమామకాల ద్వారా నియామకాలు చేపట్టి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ నియామక ఉ త్తర్వులు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో వీఆర్ఏ లు, వారి వారసులు తీవ్ర మనోవేధనకు గురవుతున్నారని, ఇప్పటి వరకు 17 మంది మనోవేధనతో మృతి చెందడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు కారుణ్య నియామకాల ఉత్తర్వులు వెంటనే జారీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అంజయ్య, జనార్ధన్, శ్రీనివాస్, రాజు, శేఖర్, యాదయ్య. సంగమేశ్వర్, నర్సిములు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్



మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్

పరిగి మేజర్ న్యూస్ (జూలై 08): పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో సోమవారం పరిగి మండలానికి సంబందించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను (95 మంది లబ్ధి దారులకు రూ.95,11,020/- మొత్తం చెక్కులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడూ కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేస్తుందని మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్రామాలలో సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తుందన్నారు. అదేవిధంగా మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ల పేరిట అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేసి పనులు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత కరెంట్ అందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆగస్టు 15 వ తేదీ లోపు ఏకకాలం లో రూ.2 లక్షల వరకు రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోతోందని తెలిపారు.. గతంలో మాదిరిగా అర్హులు అయిన వారికి ఇండ్లు మజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ , మండల అధ్యక్షుడు పరశు రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

# ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచరాదు

● వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

● ప్రజావాణికి 122 ఫిర్యాదులు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 08): ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం నుండి మండల స్థాయి ప్రజావాణి ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మొదటిసారిగా మండలాలలో పూర్తిస్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి మండలంలో కుడా మండల కార్యాలయాలలో మండల స్థాయి అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. నియోజకవర్గ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు ప్రజా వాణి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా విద్య, వైద్య, బిసి, గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, భూ సర్వే తదితర అంశాలకు సంబంధించి 122 ఫిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు పంపించమన్నారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ కుమార్, ఆర్డిఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి వీల్‌చైర్‌పై వృద్దురాలు

## స్కూల్ బస్సులకు ఆర్టీఏ నిబంధనల ప్రకారం
# అన్ని పత్రాలు కలిగి ఉండాలి

● పరిగి ఎంవిఐబి.వీరేంద్ర నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 08): ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఆర్టీఏ నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు కలిగి ఉండాలని పరిగి ఎం వి ఐ బి.వీరేంద్ర నాయక్ తెలిపారు. సోమవారం గ్రీన్ పార్క్ హోటల్ లో ప్రైవేట్ స్కూల్ బస్సు యాజమాన్యాలకు, డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన, డ్రైవర్స్ యొక్క విధి నిర్వహణ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి స్కూల్ బస్సులో మెడికల్ బాక్స్ (ఫస్ట్ ఎయిడ్ బాక్స్), ఫైర్ కిట్, అమ్మేర్ ఎమర్జెన్సీ ఎగ్జిట్, హ్యాండ్ బ్రేక్, ఇండికేటర్ లైట్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి బస్సుకు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు టాక్స్ పర్మిట్, ఎఫ్‌సి, ఆర్ సి, డ్రైవింగ్ లైసెన్స్, పియుసి వాహనంలో ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంవీఐ కిషోర్, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్పందనలేని ప్రజాపాలన.. ఒక్క ధరఖాస్తూ రాలేదు




ధరఖాస్తుల కోసం వూచి చూస్తున్న అధికారులు

మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై 07)ప్రతి సోమువారం నిర్వహించే ప్రజాపాలనుకు సోమవారం స్పందనలేదు 08న జరిగిన సోమవారం ప్రజాపాలనకు ఒక్క ధరఖాస్తూ కూడారలెదనీ అధికారులు తెలిపారు. ఇచ్చే ధరఖాస్తులకు స్పందనలేకనా ప్రజలకు అవగహాన లోపమా కాని రెండవ ప్రజాపాలనకు ఒక్కధరఖాస్తూ రాకపోవడంతో ప్రజాపాలన వెలవెల పోయింది. అధికారులు ఎంపిడిఓ రాజామల్లయ్య,సూపరిండంట్ కృష్ణారావు, ఎపిఎం మధూకర్,ఎపిఓ అంజిరెడ్డి పోలీస్ అధికారి,మళ్ళిఖార్జున్‌లు వెచివేచి ధరఖాస్తులు ఎంతకు రాకపోవడంతో స్పందన కరువైందనీ తెలిపారు.

## ఐదేళ్లు ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించింది
## మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి



పదవి కాలం ముగిసిన ఎంపీటీసీలకు సన్మానించిన పాలకవర్గం.

కోటపల్లి మేజర్ న్యూస్ (జూలై 08): ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం మాకు లభించినందుకు చాలా సంతోషంగా ఉందని, రాజకీయ నాయకులకు పదవులు శాశ్వతం కాదని తాత్కాలికమేనని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పదవి కాలం పూర్తయిన సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పాలకవర్గం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఐదేళ్లపాటు సేవ చేసుకునే భాగ్యం మాకు ప్రజలు కల్పించడంతో వారికి సేవ చేసుకునే భాగ్యం కలిగిందని అందులో చాలా సంతోషం వేసిందని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు నిత్యం ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజలకు సేవ చేసుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. 5 ఏళ్లపాటు ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజల సమస్యలు తీర్చడంలో మాకు ఎంతో సంతోషం వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉమాదేవి, ఎంపీటీసీలు బందయ్య, మహేష్ గౌడ్, నరసింహారెడ్డి, వీణ, అంబిక, ఎంపీడీవో డానియల్, తదితరులు ఉన్నారు.

సూర్య

మంగళవారం
9 జూలై 2024

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 08): జననేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మందమల్లమ్మ చౌరస్తాలో స్వర్గీయ ఉమ్మడి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి విచ్చేసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా హృదయాల్లో చిరస్మియంగా నిలిచారు. ఆయన జననేత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నప్పుడు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా చైర్మన్ పర్సన్ తీగల అనిత రెడ్డి , మాజీ ఎంపీటీసీ సిద్ధాల దశరథ్, సురేందర్ రెడ్డి, పైల శేఖర్ రెడ్డి, కీసరి యాదిరెడ్డి, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు కే పద్మ , మహిళా నాయకురాలు అరుణ, మంకాళి యాదయ్య, రాజ్ కుమార్, అజయ్, కాల కుమార్, కే సంతోష్, సైదులు, పరశురాం,విజయ్ రెడ్డి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు





బాలాపూర్ మేజర్ న్యూస్ ( జులై 08): స్వర్గీయ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ లో వైఎస్ఆర్ పార్క్ వద్ద మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జననేత,స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి పురస్కరించుకొని వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి,మల్లారి శ్రీకాంత్ రెడ్డి,చప్పిడి సంతోష్ రెడ్డి,కుంచె నాగేందర్ గౌడ్,దిండు శ్రీనివాస్ గౌడ్, తిరుమల రెడ్డి, నాగరత్నం,యాదయ్య, వినోద్ నాయక్,భీమిడి చంద్రపాల్ రెడ్డి,నైనా చారి,విజయ్,అరుణ్ రెడ్డి,గిరి ముదిరాజ్ పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

★ నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు




మంచాల, మేజర్ న్యూస్ (జులై 08) : మండల కేంద్రంలో సోమవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఆలోచన చేసి ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, వృద్దులకు ఫెన్షన్ , ఆపదలో ఉన్నవారికి 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇప్పటికీ పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ, పిఏసిఎస్ చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్, నరేందర్ఎడ్డి, నాయకులు ఎండీ వాజీద్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, మాజీ సర్పంచ్‌లు రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య, గుండెమోని మల్లేష్, సత్తయ్య పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ కొనసాగించాలి

★ నగదును సొసైటీ ఖాతాలో జమ చేయాలి

★ టీఎంకెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ



మంచాల, మేజర్ న్యూస్ (జులై 08) : రాష్ట్రంలోని మత్స్య కారులకు భరోసా కల్పించేందుకు ఉచిత చేపపిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని టిఎం కెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం ఆగపల్లిలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో గోరెంకల నర్సింహ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో రియల్ ఎస్టేట్ , పట్టణీకరణ, పరిశ్రమల పేరుతో కబ్జాలకు గురవుతున్న చెరువులు, కుంటలను కాపాడాలని, శాటిలైట్ ద్వారా డిజిటల్ సర్వే చేయించి ఎఫ్‌టీఎల్ హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా కాగజ్‌గట్ గ్రామంలో అల్లి చెరువు కబ్జా చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. లేని యెడల మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో చెరువు కబ్జా లను కూల్చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చెనమోని శంకర్, మండల అధ్యక్షులు చింతకింది జంగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జిలమోని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బొద్రమోని నర్సింహ పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

–జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 8) ఃగుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శిగా పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... చేవెళ్ల మండల కేంద్రంలోని సర్వే నెం.75లో పేదలు గుడిసెలు వేసుకుని 16నెలలుగా నీళ్లు, కరెంట్ లేకున్న జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికెఎంయు జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, శ్రీనివాస్, శంకర్, సుదీర్, మక్బూల్, డాక్టర్ శౌరీల్, వడ్ల మంజుల, శివ, శివయ్య, రఘు, నారాయణ, మధులత, విజయమ్మ, జయమ్మ, ఆనందం, యాదగిరి, నర్సింలు తదితరులు ఉన్నారు.

# సీఎస్‌ను కలిసిన చింపుల సత్యనారాయణరెడ్డి

–తాండూర్‌లో డస్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 8) ఃతెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి చైర్మెన్, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతకుమారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు చింపుల సత్య నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కాలుష్యంతో అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని, కాలుష్యం కారణంగా ప్రతిరోజు ఎంతోమంది చనిపోతున్నారన్నారు. కాలుష్య నియంత్ర మండలిలో సిబ్బంది కొరత ఉన్నందున సిబ్బందిని నియమించాలని చైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. అత్యధికంగా తాండూర్ ప్రాంతం నుంచి డస్ట్ వస్తున్నందున తాండూర్‌లో డస్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

# జన హృదయ నేత వైయస్ రాజశేఖర రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 08): జనహృదయనేత మరపురాని మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. వైఎస్ ఆర్ 75 జయంతి సందర్భంగా కందుకూరు మండల కేంద్రం లో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచెన్న గారి లక్ష్మ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ మెంబర్ సభ్యులు నిజమోద్దీన్, మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి పీసీసీ మెంబర్ దేపా భాస్కర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,మాజీ వైస్ వైస్ ఎంపీపీ శమంతా ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 104, 108, ఆరోగ్య శ్రీ పథకాలతో పేద ప్రజలకు ఎనలేని వైద్య సేవలు చేశారన్నారు. కుల,మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ "నేనున్నానని ..మీకేమీ కాదని భరోసా ఇచ్చిన ప్రజా నాయకుడు వై.ఎస్.ఆర్. కు జోహరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ కో –ఆర్డినేటర్ మొహమ్మద్ అఫ్జల్ బేగ్,గుంద్ర సుధాకర్ రెడ్డి,సూరసాని జైపాల్ రెడ్డి, మంద సాయిలు,ప్రశాంత్ కుమార్,వరికుప్పల బాబు, అనేగౌని పాండు గౌడ్,గంగుల సురేందర్ రెడ్డి,సయ్యద్ అజీజ్,గట్ల రవీందర్,బుక్క పాండురంగారెడ్డి, జగదీష్,కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి, విగ్రహానికి పాలభిషేకం



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జులై 08): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి ఉత్సాహాలు ఆయన విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా మందమల్లమ్మ చౌరస్తాలో స్వర్గీయ మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి ఉత్సాహాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి పండ్లు, పంపిణీ అలాగే పాలభిషేకం చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, లతోపాటు కార్పొరేషన్ కార్పొరేటర్లు నాయకులు, మహిళలు, యువ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# బిఆర్ఎస్ పార్టీకి త్వరలోనే పూర్వవైభవం తెస్తాం..

## ● బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తిక్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు కార్తిక్‌రెడ్డి

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (జులై 08): బిఆర్ఎస్ పార్టీకి త్వరలోనే పూర్వవైభవం తెస్తామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు పెట్టుబడి సాయం అందించి మూడు పంటల పండించేందుకు నీరు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనటువంటి పెన్షన్ విధానాన్ని 2000 కు పెంచినట్లు గుర్తు చేశారు. ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో ఇంటింటికి నల్ల నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ దక్కిందని అన్నారు. ఇంట్లో ఉండే నాయకులను తీసుకొచ్చి ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా గెలుపించుకొని రాజకీయ భవష్యత్తు ఇచ్చిన మాజీ సీఎం కేసీఆర్‌కు కొందరు నాయకులు వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. ఆ నాయకులకు త్వరలోనే కేసీఆర్ విలువ తెలుస్తుందని తెలిపారు. రాబోయే ఎంపిటిసి, సర్పంచ్, జడ్పిటిసి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులే గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు ఎవ్వరు కూడా అధైర్య పడొద్దని మనకు మంచి రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. వికారాబాద్ చేవెళ్ల ఉమ్మడి రంగారెడ్డి ప్రాంతాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూముందుంటానని అన్నారు. అదేవిధంగా సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను ఖండిస్తూ పార్టీ మారే ప్రసక్తి లేదని అన్నారు. నమ్మిన వాళ్ల కోసం తన స్వార్ధ రాజకీయాలు చేయమని అన్నారు. తధానంతరం కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు ఆర్కతల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పట్లోళ్ల కార్తిక్ రెడ్డి వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి, అనంత్ రెడ్డి సొసైటీ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి ,మాజీ ఎం పి టీ సి లు విజయ్ ,దయాకర్ రెడ్డ్ ,నాయకులు,భరత్ రెడ్డి,మాణిక్ రెడ్డి, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, విట్టల్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ప్రకాశం, పురుషోత్తం ,సయ్యద్ గౌస్ ,నరేందర్ రెడ్డ్ ,శాంతికుమార్, మల్లేశం, బ్రహ్మారెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన పరిగిఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి. రాంమోహన్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (జులై 08): దోమ మండల కేంద్రంలో సోమవారం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మహిళా సాధికారత పేరుతో మహిళా సంఘాల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో ఏకకాలంలో రుణమాఫీ అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేష్ బాబు,,ఆర్ ఐలు సుదర్శన్, శివప్రసా ద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు యాదవ రెడ్డి, జకటి వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభాకర్ రెడ్డి, శాంతు కుమార్,రాములు నాయక్,పి.రాఘవేందర్ రెడ్డి,రమేష్ గౌడ్,యాద య్య గౌడ్,మొగులయ్య గౌడ్,మాజీ సర్పంచ్అనంతయ్య, బ్రాహ్మన్పల్లి రవి,వివిధ గ్రామాలకాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం.

# దివ్యానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నల్ల మల్లారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

## – దివ్యానగర్ మరింత అభివృద్ధికి ప్లాట్ ఓనర్స్ సహకరించాలి – నల్ల మల్లారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నల్ల మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 08) : దివ్యానగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామ పరిధిలోని దివ్యానగర్ కమ్యూనిటి భవనంలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పలు మార్లు అధ్యక్షుడిగా దివ్యానగర్ కాలనీని అన్ని రంగాలలో చేసిన అభివృద్ధితో మరో మారు అసోసియేషన్ సభ్యులు తిరిగి అధ్యక్షుడిగా నల్ల మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎం.ఏ.జమీల్, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి.హైదర్, కార్యదర్శిగా సి.హెచ్.సుదర్శన్, సహాయ కార్యదర్శి నల్ల నిషాంత్ రెడ్డి,



నల్ల మల్లారెడ్డి ఫైల్‌ఫోటో.

కోశాధికారిగా పి.సంపత్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులుగా జి.భూమయ్య, ఎ.సురేందర్, డి.ఉషాకాంత్, వి.వెంకట్ రెడ్డి, కె.రాజు, శ్రీరాం సూర్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన నల్ల మల్లారెడ్డి మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ లైన్, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్లాట్ యజమానులు మెయింటెనెన్స్ చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాలనీలోని రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు అనుమతి లేదని, పబ్లిక్ స్థలాల పరిరక్షణకు కమీటి కృషి చేస్తుందని, దివ్యానగర్‌లోకి ఇతరులు ప్రవేశించకుండా 5సి పడమటి రెండవ ప్లాట్ నుండి ఎంఎల్ఆర్ నగర్ వరకు ఇనుప కంచెతో రెండు గేట్ల ఏర్పాటుకు అసోసియేషన్ తీర్మానించడం జరిగిందని తెలిపారు. నూతన కార్యవర్గం ప్లాట్ ఓనర్స్‌కు ఎల్లవేళల అందుబాటులో ఉంటామని, దీనికి ఒక కార్యాలయం ఏర్పాటు చేసి అందులో ఒక వ్యక్తిని నియమించడంతో పాటు సెక్యూరిటీని నియమించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు సహకరించి దివ్యానగర్‌ను అభివృద్ధి పధంలో ముందుకు తీసుకుపోదామని, అధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ల ఓనర్స్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాణికి నాలుగు దరఖాస్తులు

## ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 08): తాండూరుటౌన్‌లోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించి న ప్రజా వాణి కార్యక్రమం కు నాలుగు దరఖాస్తులు వచ్చాయి ఈ వివరాలను ఆర్డీవో శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు ఇందులో రెవెన్యూ కు సంబంధించి ఒక్కటి ఎంపిడిఓ కు సంబంధించి మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు వివిధ సమస్యలకు సంబంధించి పరిష్కారం కోసం నిరంతరం ఈ ప్రజా వాణి కార్యక్రమం కొనసాగుతుంది అని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అని ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

# అంకిత ఫౌండేషన్ ఆద్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ




బ్యాగ్‌లు అందజేస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 08): వలస కూలీల పిల్లలందరూ ప్రతిరోజు బడికి వచ్చి చదువుకోవాలని అంకిత ఫౌండేషన్ వికారాబాద్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని కొటాలగూడ ప్రాథమిక పాఠశాలలో 94 మంది విద్యార్థులకు అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, మాట్స్ , చెప్పులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పేద తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వలన వారు పిల్లల చదువులు ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే మానివేయడం జరుగుతుందని, అలాంటి పిల్లలను గుర్తించి, మోటివేషన్ చేసి తిరిగి బడులకు ప్రతిరోజు వెళ్లే విధంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక వలస కూలి, భవన నిర్మాణ కార్మికులు ఈ శ్రమ్ కార్డులు, లేబర్ కార్డు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటిని లబ్ధి పొందాలి అంటే ఈ శ్రమ్ కార్డు ,లేబర్ కార్డు తప్పనిసరి అవసరమని తెలిపారు. పది సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సుకన్య సమృద్ధి యోజనలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, అంకిత ఫౌండేషన్ వికారాబాద్ మండల కోఆర్డినేటర్ బి సంజీవరావు, అంగన్వాడి టీచర్లు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, డ్వాక్రా మహిళలు ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్బిఓఎల్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (జూలై 08): ఆర్బిఓఎల్ సంస్థ అధినేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డితో నూతనంగా నియామకమైన తాండూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నర్సిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు,అనంతరం శుభాకాంక్షలు తెలిపిన బిఎస్ ఆర్ రైతులకు అందుబాటులో నియోజకవర్గంలో రైతులకు అందుబాటులో ఉండి రైతులకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

# రైతులకు ఋణమాఫీ వెంటనే అమలు చేయాలి

● కిసాన్ మోర్చా రాష్ట్ర విజిటేబుల్ కన్వీనర్ పల్లె కృష్ణ గౌడ్



తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న కిసాన్ మోర్చా నాయకులు

కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 08): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతులకు ఋణమాఫీని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర కిసాన్ మోర్చా విజిటేబుల్ కన్వీనర్ పల్లె కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. రైతుల సమస్యల కోసం పార్టీ రాష్ట్ర కమిటీపిలుపు మేరకు కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగాఉన్న రైతుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అధికారికంగాతీసుకువెళ్ళాలని మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు కళ్లెం చెన్నారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కే గోపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో రైతు రుణమాఫీ వెంటనేచేయాలి రైతుఋణ మాఫీ ఏ సంవత్సరం అని తేడా లేకుండాఋణం తీసుకున్న ప్రతి ఒక్కరైతుకు ఋణ మాఫీ చేయాలన్నారు. ఆ రైతు బంధు రైతులకు త్వరగా అకౌంట్లో వేసి ఇప్పుడువర్షాకాలం కాబట్టి ఈ సమయంలో త్వరగా 'రైతుబంధు'ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫసల్ భీమా అమలు చేయాలని,కౌలు రైతులకు 12500 రూపాయలు వెంటనే చెల్లించాలన్నారు. ఆ రైతు కూలీలకు కూడా ప్రభుత్వం నుండి చేయూతనివ్వాలని కోరారు. ఆ రైతులకు పండించిన పంటకు క్వింటాకు అదనపు 500 బోనస్ చెల్లించాలని, రైతు కూలీలకు చేయూతను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా డైరీ కన్వీనర్ తలసాని జగదీశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొంతం జంగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లబోలు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఊటు మహేందర్, మండల ఉపాధ్యక్షులు సురసాని భూమి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం సుధాకర్ రెడ్డి, బుడ్డోల్ల దేవేందర్ గౌడ్, నాయకులు గంగుల వెంకటరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎం. వెంకటరెడ్డి,డి. యాదగిరి, జీ ప్రభాకర్, గౌర పాండు, గౌర వెంకటేష్, జి. దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులమని డబ్బులు వసూళ్లు చేసిన వ్యక్తులు అరెస్టు

● వివరాలు వెల్లడించిన డిఎస్పి బాలకృష్ణ రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి బాలకృష్ణరెడ్డి

తాండూరు మేజర్‌న్యూస్ (జులై 08)ః ఏసీబీ అధికారులమని డబ్బులు వసూళ్లు చేసిన కేసులో ఇద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి తెలిపారు. గత నెల 20వ తేదీన బండి లక్ష్మప్ప (ఎంపిడిఓ బెజ్జంకి) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూర్తి దర్యాప్తు చేయడగా ఇద్దరు యువకులు నేరస్తులుగా రుజువు కావడం జరిగిందన్నారు. పూర్తి వివరాలలోకి వెళితే.. బండి లక్ష్మప్ప సిద్దిపేట్ జిల్లా బెజ్జంకిలో ఎంపిడిఓగా విధులు నిర్వర్తిస్తున్నారు. అతని నివాసం ముత్యాల గల్లి తాండూరుకు చెందిన వ్యక్తి. అయితే గత నెల 18నాడు గుర్తు తెలియని వ్యక్తులు ఏసీబీ డీఎస్పీ అధికారులము అని తనకు ఫోన్ చేసి తనపైన ఏసీబీ లో ఫిర్యాదు వచ్చిందని తనకు సంబంధించిన పూర్తి సమాచారము వారి వద్ద ఉందని 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వక పోతే ఏసీబీ కేసు అవుతుందని బెదిరించగా ఫిర్యాదారుడు తన సంబంధించిన వ్యక్తుల ఫోన్ పే మరియు గూగుల్ పేల ద్వారా నిందితుడు ఇచ్చిన 5 వేర్వేరు ఫోన్ పే మరియు గూగుల్ పే నంబర్‌లకు 5 లక్షల రూపాయలు పంపించాడు. ఇట్టి కేసులో సోమవారం నిందితులు తరుణ్ గౌడ తండ్రి ప్రవీణ్ గౌడ (19), ముజాహిద్ పాషా తండ్రి రఫీక్ వైస్ (24)లను మహబూబ్ నగర్ బస్ స్టాండ్ వద్ద అరెస్ట్ చేసి ఒక్కొకరి నుండి 50 వేల రూపాయలు మరియు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లుతెలిపారు. మరో వ్యక్తి నూతేటి జయ కృష్ణ అలియాస్ జయసింహ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ నేరస్తుని పైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 31 కేసులు, తెలంగాణ రాష్ట్రంలో 3 కేసులు ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణ రాష్ట్రంలోనీ శంషాబాద్ మరియు సిద్దిపేట లో నమోదు అయిన 3 కేసులు కూడా ఏసీబీ అధికారులమని చెప్పి మోసగించినట్లు వెల్లడించారు. ఈ నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ అంజద్, కానిస్టేబుల్స్ శివ, షబ్బీల్, సాయప్ప మరియు మహేష్ లను డిఎస్పి అభినందించారు. ఈ సమావేశంలో సీఐ సంతోష్ కుమార్, ఎస్ కాశినాత్‌లు ఉన్నారు.

# కక్షపూరితంగానే పీర్జాదిగూడలో కూల్చివేతలు

● ఒత్తిళ్లకు లోనవుతున్న అధికార యంత్రాంగం
● మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ● భారీగా మోహరించిన పోలీసు బలగాలు
● అడ్డుపడిన బిఆర్ఎస్ నేతల అరెస్ట్
● ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు తరలింపు



మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 08)ః కక్షపూరితంగానే పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాలార్జంగ్ కంచ 1 వ సర్వే నెంబర్ లోని అక్రమ నిర్మాణాలను సోమవారం ఉదయం మేడిపల్లి తహసీల్దార్ హసినా తన సిబ్బందితో పాటు భారీ పోలీస్ బందోబస్తూతో ఇండ్లను కూల్చివేస్తున్నారని సమాచారం తెలుసుకున్న మల్కాజ్గిరి ఎం పి ఈటెల రాజేందర్, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి తన అనుచర వర్గంతో అక్కడకు చేరుకొని బాధితులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులను కూల్చివేతలు ఆపమని కోరామని, అయినా వారు వినిపించుకోకుండా కక్షపూరితంగానే పెయింట్ వేసిన ఇండ్లను సైతం వదలకుండా,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి కావాలనే అధికారుల పై ఒత్తిడితోనే నిర్మాణలను కూల్చారని మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఎం పి ఈటెల రాజేందర్ కి వివరించారు. పేదల ఇండ్లను కూల్చివేయకుండా ఆపాలని తహసీల్దార్ ని అధికారులను అడ్డుకొని నిరసన తెలిపిన బి ఆర్ ఎస్ నేతలను, అరెస్ట్ చేశారాని తెలిపారు. అనంతరం కూల్చిన ఇండ్లను చూసి ఈటెల బాధితుల వివరాలు తీసుకొని బాధితుల పక్షాన భాజపా నిలుస్తుందని సంఘటన స్థలానికి



కూల్చేసిన నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపి, మేయర్‌ల

వచ్చి అధికారుల, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకుంటున్న ఇండ్లను ఎలా కూల్చివేస్తారంటూ మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం చేస్తుందని వారికి భరోసానిచ్చారు.

మేయర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...

కక్షపూరితమైన రాజకీయాలు ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి మానుకోవాలని, అన్ని అనుమతులు పొంది పేదలు పైసా పైసా కూడబెట్టి లక్షలు పెట్టి ఇండ్లను నిర్మాణం చేసుకుంటే ఆకారణంగా అధికారులు సీలింగ్ పేరుతో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురించేయడం ఏంటని, రాజకీయంగా ఎదుర్కొనలేకనే ఇలాంటి కక్ష్యపూరిత రాజకీయాల వల్ల అమాయక ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని మండిపడ్డారు. అడిగితే మేయర్ పదవీ కావాలంటే తృణ ప్రాయంగా వదులుకోడానికి సిద్ధంగా ఉన్నానని, ప్రజల కోసం ప్రాణ త్యాగానికి సైతం వెనుకడుగు వేయబోనని మేయర్ అన్నారు.



మీడియా తో మాట్లాడుతున్నా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

# డ్రైనేజీ వ్యవస్థ పటిష్టానికి కృషి : మేయర్, డిప్యూటీ మేయర్లు



పనులను ప్రారంభిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్లు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 08) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్లో డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు శక్తివంఛన లేకుండా శ్రమిస్తున్నామని కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం బీజేఎంసీ 14 వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆసియాఖాజా, కార్పొరేటర్ టింకురెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్‌కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జినుగుర్తిలో కల్తీకల్లు తాగి ఓ వ్యక్తి మృతి

● భార్యా ఫిర్యాదుతో కేసు నమోదు ● ఎస్ఐ విఠల్ రెడ్డి



అంజిలప్ప (ఫైల్ ఫోటో)

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జులై 08)ః జినుగుర్తి గ్రామంలో కల్తీ కళ్ళు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... జినుగుర్తి గ్రామానికి చెందిన కొత్తపేట అంజిలప్ప (58) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అంజిలప్పకు కల్లు తాగే అలవాటు ఉంది. ప్రతిరోజు మాదిరిగానే సోమవారం ఉదయము గ్రామంలోని కర్రీ యశోదమ్మ, అన్నారం వెంకటప్పల కళ్ళు దుకాణాల్లో కళ్ళు సేవించేవాడు. కళ్లు తాగిన వెంటనే అన్నారం రామయ్య ఇంటి వద్ద తీవ్ర అవస్థలకు గురై అక్కడే పడిపోయాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అంజిలప్పను ఇంటికి తీసుకెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతుని భార్య శాంతమ్మ కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మృతదేహాన్ని తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ విట్టల్ రెడ్డి పేర్కొన్నారు.

**జినుగుర్తిలో జోరుగా కల్తీకల్లు విక్రయాలుః మాజీ ఎంపీపీ రామ్ లింగారెడ్డి**

తాండూరు మండలం జునుగుర్తి గ్రామం తో పాటు పలు గ్రామాలలో కల్తీకల్లు జోరుగా సాగుతుందని మాజీ ఎంపీపీ రామ్ లింగారెడ్డి ఆరోపించారు. సంబంధిత ఎక్సైల్ శాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మామూలు మత్తులో తేలియాడుతున్నారని మండిపడారు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ ఉన్నత అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరారు.

# తెలంగాణ స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ గా...చల్లా



బాలాపూర్ మేజర్ న్యూస్ (జులై 08): తెలంగాణ స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్గా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి మెహిధిపట్నం టి యు ఎఫ్ ఐ డి సి ఆఫీస్ లో ఛార్జ్ సోమవారం తీసుకోవడం జరిగింది. టి యు ఎఫ్ ఐ డి సి ఆఫీస్ లో ఐఏఎస్ ధనకిషోర్ ప్రిన్సిపల్ సెక్రటరీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ మెంబెర్ సంకెపల్లి సుధీర్ రెడ్డి, టీఎస్ టీఎస్ డిసి చైర్మన్ మన్నే సతీష్ మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కవిత బాల్ రెడ్డి,కార్పొరేటర్ బాలమణి, చల్లా ప్రభాకర్,ఏదుదొడ్ల సురేందర్ రెడ్డి, కీసరి యాదిరెడ్డి, సుభాష్ రెడ్డి, విజయ్ రెడ్డి, మరియు చల్ల కుటుంబ సభ్యులు అభిమానులు,కార్యకర్తలు పాల్గొని పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# భాజపా నాయకులు దిగజారుడు రాజకీయాలు చేయొద్దు

- అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు
- ప్రభుత్వ భూములు అమ్మకాలకు మాజీ సర్పంచ్‌కి ఎలాంటి సంబంధం లేదు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్



సమావేశంలో మాట్లాడుతున్నకాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేందర్

పూడూరు మేజర్ న్యూస్ (జులై 08)ః భాజపా నాయకులు పబ్బం గడుపుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ హెచ్చరించారు. మండల పరిధిలోని ఎన్మేపల్లి రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబర్ 99 లో ఉన్న ప్రభుత్వ భూములు ఎవరు అమ్మకాలు కొనుగోలు చేయడం లేదని ఆయన తెలిపారు. మాజీ సర్పంచ్ పై వస్తున్న అసత్య ఆరోపణలు ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిధిలోని మన్నెగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక భాజపా నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తే కోరుకునేది లేదని అన్నారు భాజపా నాయకులే ఎర్రమట్టి మైనింగ్ చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన బిజెపి నాయకులకు మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. అనంతరం మాజీ సర్పంచ్ రాములు మాట్లాడుతూ...ఎక్స్ ఆర్మీ సర్టిఫికెట్ పేరుతో తాను ఎలాంటి భూములు అమ్మకాలు కొనుగోలు చేయలేదని విలేకరుల సమావేశంలో వెల్లడించారు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ప్రభుత్వ భూములు తాను అమ్మకాలు కొనుగోలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఆనందం రఘునాథ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సింలు, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ షకీల్, నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, వీరేశం, అబ్రహం, అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తతలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో పడకేసిన పాలన

- గ్రామాలలో పారిశుద్ధ్య లోపం
- ఆరు నెలలుగా పంచాయతీలకు నిధులు నిల్
- చిన్న జీపీలకు రూ.70 వేల పైగానే ఖర్చు
- పెద్ద జీపీలకు రూ.లక్షలలో ఖర్చు
- చేతులెత్తేసిన ప్రత్యేక అధికారులు
- అధ్వానంగా డ్రైనేజీలు..
- గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తప్పని కష్టాలు..



మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 7) : దేశానికి పల్లెలు పట్టుకొమ్మలయితే ఆ పల్లెల్లోని గ్రామపంచాయతీల లో పైసలు లేక పలు అభివృద్ధి పనులు నోచుకోవడం లేదు. ఫిబ్రవరి ఒకటవ తేదీన గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. కాగా ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడడ మే కాకుండా ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడ ంలో విఫలమవుతున్నారు. మేడ్చల్ మండలంలో 17 గ్రామపంచాయతీలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు ఇవ్వకపోవడం తో పంచాయతీల నిర్వహణ గాడి తప్పి పరిస్థితి అధ్వానంగా మారుతుంది. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శిని నియమించి కార్యదర్శులపై ఆర్థిక భారం పడకుండా నెల నెల పల్లె ప్రగతి ద్వారా ప్రత్యేక నిధులను విడుదల చేసింది. దీంతో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయి. గ్రామానికి వచ్చే ప్రత్యేక నిధులతో పాటు ఇతర అభివృద్ధి పనులకు వచ్చే నిధులతో గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేపట్టేవారు. అందులో మొక్కల పెంపకం, పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా చేపట్టేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు నెలలు దాటి ఆరవ నెల నడుస్తున్న గ్రామ పంచాయతీలకు రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదు. దీంతో గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పాలన పడకేసింది. దీంతో గ్రామ పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతు న్నాయి. గ్రామ పంచాయతీలలో ఖాతాలు కూడా ఖాళీ అయ్యాయనే మాటలు వినిపిస్తున్నాయి. కనీసం విద్యుత్ బల్బులు, విద్యుత్ బోర్డు మరమ్మతులు, డీజిల్ కొనలేని పరిస్థితితో పాటు కరెంట్ బిల్లులు కట్టడం సైతం భారంగా మారింది. మురుగు కాలువలు తీయడం, ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరి పారేయడం తలనొప్పిగా మారింది. దీంతో గ్రామ పంచాయతీల పాలనపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించడం లేదనే విమర్శలు బలంగానే పలువురు ఆరోపిస్తున్నారు. ప్రత్యేక అధికారులు చేతులెత్తేయడంతో గ్రామపంచాయతీ కార్యదర్శులు బయట నుంచి అప్పులు చేసి కనీస అవసరాలు తీర్చేందుకు నానా తంటాలతో సతమతమవుతున్నారు. చిన్న గ్రామ పంచాయతీల లో కొంత నయంగా ఉన్న వెయ్యిలోపు జనాభా ఉన్న పెద్ద పంచాయతీలలో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. గత ఫిబ్రవరి రెండో తేదీ నుంచి పాలన ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్ళగా.. సర్పంచుల హయాంలోనే మెరుగైన సేవలు అందాయనే భావన ప్రజలలో వ్యక్తమవుతుంది. జనవరి 31వ తేదీతో సర్పంచులు పదవీకాలం ముగియడంతో గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ప్రత్యేక అధికారులు వేరు వేరు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తుండడంతో ఆయా గ్రామాలకు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి మాత్రం చొరవ చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

**అధ్వానంగా డ్రైనేజీలు..:**

ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రధాన పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా మారాయి. పల్లెలలో చెత్త సేకరించకపోవడంతో వీధులన్నీదు ర్వాసన వెదజల్లుతుంది. డ్రైనేజీల్లో మురుగు స్తంభించింది. ఫలితంగా గ్రామాల్లో దోమలు బెడద పెరిగింది. ఇక గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రజా పాలనలో నానా తంటాలు పడుతున్నారు.

**గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తప్పని కష్టాలు..:**

గ్రామపంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం పడుతుంది. ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ఐదు నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ స్థాయిలో ఏ చిన్న మీటింగ్ జరిగిన గ్రామపంచాయతీ కార్యదర్శులే జేబు నుంచి డబ్బులు పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు ముఖ్యమైన ఆర్థిక ఆధారాలు కాగా 2022 ఆగస్టు నుంచి ఎస్ఎఫ్ సి నిధులు సైతం రావడం లేదు. ఇక జనాభాకు అనుగుణంగా ఒక్కొక్కరికి రూ.812 చొప్పున 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తుంది. కానీ ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అవి కూడా రావడం లేదని పలువురు పంచాయతీ కార్యదర్శులు తెలుపుతున్నారు. పెద్ద పంచాయతీలలో ఇంటి పన్నులు, గృహ నిర్మాణం ఫీజులు, వ్యాపార వాణిజ్య లైసెన్స్ ఫీజులు ద్వారా కొంత ఆదాయం సమకూరుతుంది. కానీ చిన్న గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్ తప్ప ఎలాంటి ఇతర ఆధారాలు లేవు. ఇంటి పన్నులు చాలామంది కట్టరని తెలుస్తుంది. ఇక వీరు నెల నెల టాక్టర్ ఈఎంఐ, డీజిల్, గ్రామానికి సరఫరా చేసే నీటి బోరు రిపేర్లు, డంపింగ్ యార్డుల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్ జీతాలు, పారిశుద్ధం, ప్లాస్టిక్ ఏరివేత, త్రాగునీటి సరఫరా లాంటి కార్యక్రమాలను నిర్వహించాల్సి వస్తుంది. అయితే వీటికి వనరులు లేక గ్రామ పంచాయతీ కార్యదర్శులు నానా అవస్థలుపడుతున్నారు. గ్రామాలలో ప్రధానంగా ఇంటింటి చెత్త సేకరణకు ట్రాక్టర్ ను గ్రామంలోకి పంపాలంటే దానికి డీజిల్ పోయాల్సి ఉంటుంది. ఒక చిన్న గ్రామ పంచాయతీకి లెక్క కట్టిన నెలకు ఎంత లేదన్న సుమారు డీజిల్ కు, హో ట్రాక్టర్ మెయింటనేన్స్ కు సుమారు రూ.35 వేలకు పైనే ఖర్చువుతుందని ఇలా ఎన్నో పనులు గ్రామాలలో చూసుకోవాల్సి వస్తుందనిపంచాయతీ కార్యదర్శులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ప్రత్యేక అధికారులు కనీసం గ్రామ పంచాయతీల వైపు తొంగి చూసిన దాఖలాలు లేవు. దీంతో ఒక్కొక్క గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐదు నెలల కాలంలో రూ.70 వేల నుంచి రూ.90 వేల వరకు అప్పులు చేసినట్లు చెబుతున్నా రు. మేజర్ గ్రామ పంచాయతీలలో రూ.లక్షల్లోనే ఖర్చు పెట్టినట్లు తెలుస్తుంది. గతంలో చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లు, ట్రక్కులు, ట్యాంకర్లు కొనుగోలు చేశారు. ఇవి సంబంధిత పంచాయతీ కార్యదర్శుల పేరిట రిజిస్ట్రేషన్ అయ్యాయి. వాటికి ఈఎంఐ కట్టకపోతే వారి సొంత ఖాతాలకు సంబంధిత సిబిల్ స్కోర్ పడిపోతుందని పలువురు వాపోతున్నారు. దీంతో సొంత అవసరాలకు బ్యాంకు నుంచి అప్పులు పుట్టని పరిస్థితి నెలకొందని అంటున్నారు. తమకు వచ్చిన జీతం గ్రామాలకు పెట్టుకుంటూ పోతే.. తమ కుటుంబ పోషణ ఎలా గడిచేదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. సర్పంచుల ఎన్నికలు అయ్యే వరకు ఎలా నెట్టుకు రావాలో అంటూ పంచాయతీ కార్యదర్శులు కన్నీటి పర్యంతమవుతున్నారు.



# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



పాఠశాలలో శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 08)ః పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికుల చేత పాఠశాలలో పరిసరాలు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం సమిపించడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## ఎంపీడీవో రామకృష్ణ నాయక్



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 08)ః ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి 34 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీధర్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, ఏపీఎం శోభ, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ భూములను కాపాడాలి

## ఎస్ఎం.గౌసన్, మైనారిటీ నాయకులు



కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 8): కొడంగల్ ప్రాంతంలో గల వక్ఫ భూములను కాపాడాలని మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వక్ఫబోర్డుకు సంబంధించిన భూములను ఎవరైనా కొనుగోలు చేసినా, విక్రయించినా రెవెన్యూ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నా రు. ఈ విషయంపై ఇప్పటికే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. కోట్లాది రూపాయలు విలువ చేసే వక్ఫ భూములను కొందరు కబ్జా చేసి విక్రయానికి పాల్పడుతున్నట్లు తెలిసిందన్నారు. రెవెన్యూ అధికారులు వక్ఫ భూములను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# రైతు నేస్తంను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

కుల్కచర్ల మేజర్ న్యూస్ (జులై 08)ః రైతు నేస్తంను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. రైతు నేస్తం(వీడియో కాన్ఫరెన్స్) మండల కేంద్రంలోని రైతుగా వేదిక వద్ద వారు మాట్లాడుతూ తేది 09.07.2024, ఉదయం 9:45గనీ.నుండి11గంటల వరకువానాకాలంలో సాగు చేసే అన్ని పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడుతారని వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు కోరారు.

# కీటకజనిత వ్యాధుల నియంత్రణపై అవగాహన కార్యక్రమం






ఆమనగల్లు, మేజర్‌న్యూస్( జూలై 08): ఆమనగల్లు మండల పరిషత్ సమావేశ భవనంలో సోమవారం కీ టకజనిత వ్యాధుల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమ మాధూరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారిణి, మహేశ్వరం ఏడిఏ సుజాత ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంటువ్యాధుల నివారణకు చేపడుతున్న చర్యల్లో ప్రజలంతా భాగస్థులు కావాలని కోరారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు తమ ఇండ్ల పరిసరాల్లో వర్షపునీరు నిల్వకుండ జాగ్రత్తలు పాటించాలని, అదే విధంగా ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలం ఆరంభమవుతున్న నేటి తరుణంలో ప్రజలంతా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయనున్న వనమహోత్సవ కార్యక్రమ ప్రాముఖ్యతను ప్రత్యేక అధికారిణి వివరించారు. అనంతరం గ్రామపంచాయతి కార్మికులకు పెండింగ్ వేతనాలు మంజూరుచేసేలా చర్యలకు ఎంపిడిఓ కుసుమమాధూరి, ప్రత్యేక అధికారిణి సుజాతలకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో వైద్యాధికారిణీలు డాక్టర్ మంజుల, డాక్టర్ విజయ, ఎంపిహెచ్ఓ తిరుపతిరెడ్డి, ఎంపిఓ ఉమారాణి, ఏపిఓ మాధవరెడ్డి, ఉపాధిహామి ఇ.సితో పాటు వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు, ఉపాధిహామి, ఐసిడిఎస్, ఐకెపి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గవర్నమెంట్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో వెట్టిచాకిరి



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 08): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చింతలకుంట గవర్నమెంట్ స్కూల్లో చిన్నపిల్లలతో బెంచి లు( టేబుల్స్) ఎత్తియడం మరియు తుడిపీయడం చేపిస్తున్నారు. అక్కడ ఉన్నటువంటి ప్రిన్సిపాల్ మేడం మరియు ప్రిన్సిపాల్ సార్ ఆయాలు దగ్గర ఉంచుకొని పిల్లలతో పనిచేయడం బాధాకరమైన విషయం పలువురు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను పిల్లలని చదువు కొరకు గవర్నమెంట్ స్కూల్ కు పంపిస్తే పని చేపిస్తున్నారు. ఇదే నా తెలంగాణలో కాంగ్రెస్ గవర్నమెంట్లోని గవర్నమెంట్ స్కూల్లో జరుగుతున్నటువంటి చిన్నపిల్లల వెట్టి చాకిరి సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నారు. మనము చిన్నపిల్లలకి పనులకు పంపకుండా బడికి పంపిస్తే బడిలో కూడా వెట్టి చాకిరి చేపిస్తున్నారు. ఇది ఎక్కడో కాదు మన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చింతలకుంట గవర్నమెంట్ స్కూల్లో జరుగుతున్నటువంటి వెట్టి చాకిరి చూసి కాలనీవాసులు ఆవేదనతో వాపోయారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి

తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జులై 08) : తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధిలోని ప్రజలంత సీజనల్ వ్యాధుల పట్ల, రాబోయే వర్షాకాలంలో ప్రబలే వ్యాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయంలో వైద్య సిబ్బంది, డాక్టర్లతో,ధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనురాధ రాం రెడ్డి మాట్లాడుతూ విష జ్వరాలకు దోమలు వాహకాలుగా ఉంటాయని, దోమలు పెరగకుండా మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజలు చెత్తను రోడ్లపై పడవేయకుండా ఆటోలకు ఇవ్వాలని, రోడ్లపై వేయడం వల్ల అంటు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహొూత్సవం కార్యాచరణ, నీటి సమస్యలు, పైప్ లైన్ లీకెజ్, కొత్త పైప్ లైన్ లు గురించి హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులతో, కౌన్సిల్ సభ్యులతో, మున్సిపల్ అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ , కౌన్సిలర్లు, హెచ్ఎం డబ్ల్యూ.ఎస్.ఎస్.బి అధికారులు, జిఎం శ్రీధర్, డిజిఎమ్ సునీల్, మేనేజర్ వినయ్, వైద్యులు డాక్టర్ శ్రవణ్, హెల్త్ సూపర్ వైజర్ నర్సింహులు, మున్సిపల్ డి.ఈ సత్యనారాయణ, ఏ.ఈ.ఈ మల్లికార్జున్, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఇ. ఇ హరీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు ఘన నివాళి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 08): ఆమనగల్లు పట్టణంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి75వ జయంతి కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాజశేఖర్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. దివంగత రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో పార్టీ శ్రేణులంతా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి ఎం.ఎ ఖలీల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దావ ధనుంజయ, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ ఖాదర్, కృష్ణనాయక్, వస్పుల శ్రీశైలం, అలీమ్, సురేష్ నాయక్, నాజర్, మహేష్ , ఖాదర్ ఖాద్రి, పులికంటి మైసయ్య, మహమ్మద్ రఫీ, శేఖర్‌గౌడ్, జలాల్, కాలే మల్లయ్య, గాజుల శ్రీను, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన పాతూరి వెంకట్ రావు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 08) : టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కమ్మ సేవా సమితి అధ్యక్షుడు పాతూరి వెంకట్ రావు, ఆయన కుమారుడు డాక్టర్ పాతూరి అనిల్‌లు మర్యాదపూర్వకంగా కలిసారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యలు తీసుకుని, హైదరాబాద్‌కు రావడంతో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పాతూరు వెంకట్‌రావు, ఆయన కుమారుడు అనిల్ లు ఆయనకు పుష్పగుచ్ఛం అంధజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

# మృతుడి కుటుంబానికి శివదీక్ష స్వాముల ఆర్థిక సహాయం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ ( జూలై 08): ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకాంత్ కాలనీకి చెందిన తాపీ మేస్త్రీ, శివమాలధారణ గురుస్వామి బొందల బాలస్వామి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న సహచర శివమాలధారణ భక్తులు , శివదీక్ష స్వాములు సోమవారం బాలస్వామి కుటుంబీకులను పరామర్శించి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివమాలధారణ భక్తులు, మృతుడి కుటుంబీకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

**▶▶ రైతులకు రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి**

**▶▶ ఆర్ ఐ కి వినతిపత్రం అందజేత ▶▶ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ డిమాండ్**



యాచారం మేజర్ న్యూస్ ( జులై 08): రాష్ట్ర కిసాన్ మోర్చా పిలుపు మేరకు యాచారం మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యల పరిష్కరించాలని ఆర్ ఐ రామకృష్ణ, మురళి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేని ఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరానికి ఖరీఫ్, రబీ కలుపుకొని 15 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవ సాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వాలని అన్నారు. యాచారంలో వేలాది పెండింగ్ లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ భూములు సర్టిఫికెట్లు, అసైన్మెంట్ భూములు, ఆన్లైన్లో పట్టాలో ఎక్కించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించిన యెడల బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన ఉదతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జంగయ్య గౌడ్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్ ,జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు నక్క శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, ఉపాధ్యక్షులు పత్తి రాజు, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు నాయిని పాండు రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పల్లపు నరేష్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్త, విషయం శెట్టి సంతోష్ గుప్తా, లింగం తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద మృతి కేసును చేదించిన పోలీసులు

## ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలింపు

శంకర్పల్లి మేజర్ న్యూస్( జులై 8) ఇటీవలే నాలుగు రోజులు కిందట వృద్ధుడిని హత్య చేసిన సంఘటన లో మృతి చెందిన కేసును పోలీసులు చేదించారు. నిందితులు ఇద్దరని పట్టుకొని రిమాండ్ కు తరలించారు. శంకర్పల్లి సిఐ హబీబుల్లా ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం నారాయణఖేడ్ కు చెందిన భీమయ్య అనే వ్యక్తి గత 15 సంవత్సరాలుగా కాగితాలు ఏరుకుంటూ, ఇంద్రారెడ్డి మినీ స్టేడియంలో ఒక రూమ్ లో ఉండేవాడు. ఈనెల మూడవ తేదీన మృతుడు భీమయ్య మనమరాలు అయినా మల్లేశ్వరి మరియు తన భర్త సాయికుమార్ తన పిల్లలతో కలిసి భీమయ్య దగ్గరికి వచ్చారు. సాయంత్రం సమయంలో ముగ్గురు కలిసి మద్యం సేవించారు. తాగిన మత్తులో భీమయ్య హిందితుడు సాయికుమార్ను తిట్టడంతో, కోపం పట్టలేకపోయిన సాయికుమార్ ఆవేశంలో అక్కడ ఉన్న కూరగాయల కత్తి తీసుకొని భీమయ్య మెడపై కోయగా, తన భార్య మల్లీశ్వరి భీమయ్య కాళ్లు పట్టుకుంది. భీమయ్యకు ఎక్కువ గాయం కావడంతో అక్కడికక్కడే మృతించాడు. వెంటనే నిందితులు తమ పిల్లలను తీసుకొని అక్కడినుండి పరారయ్యారు. ఈనెల 4వ తేదీన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏసును నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా, ఇద్దరు నిద్దుతులను పోలీసులు పట్టుకొని జే ఎఫ్ సి ఎం కోర్టు చేవెళ్లలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

# పొలానికి వెళ్తుండగా మహిళా మేడలో బంగారు పుస్తెల తాడును లాకెళ్లిన దుండగులు

షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 08)షాబాద్ మండలం ఎల్గొండ గూడ గ్రామంలో కుమ్మరి చిలకమ్మ తన కోడలితో కలిసి పొలానికి వెళ్తుండగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి తన మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని వెళ్లారు అని బాధితురాలు తెలిపింది. బాధితురాలు వారిని ఎదిరించగా వెనకాల కూర్చున్న వ్యక్తి బాధితురాలి మోచేతిని మెలి తిప్పి తన మెడలో ఉన్న పుస్తెలతాడును లాకొని వెళ్ళాడని బాధితురాలు వాపోయింది. దుండగులకు సుమారుగా 25 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉంటుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పేదవాడి గుండె చప్పుడు వైఎస్ఆర్

● సంక్షేమంతో చరిత్రలో చెరగని ముద్ర

● మరపురాని మహానేతకు ఘన నివాళులు అర్పించిన..

**మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి**

శామిర్ పేట,మేజర్ న్యూస్(జూలై08):పేదవాడి గుండెచప్పుడు వైఎస్ఆర్ అని సంక్షేమంతోచరిత్రలో చెరగని ముద్రవేసుకున్నారని షామిర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు.ఉమ్మడి శామిర్ పేట మండలం మాజీ జడ్పిటీసి పి.బాలేష్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్: వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 జయంతి సందర్భంగా మున్సిపల్ లోని దేవర యంజాల్ లో సోమవారం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి,మాజీ జడ్పిటీసి బాలేష్ లు మాట్లాడుతూ... వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండు సార్లు బాధ్యతలు స్వీకరించి. తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికి చెరగని ముద్ర వేసుకున్నారు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకొని ఆ కష్టాలన్నీ సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతో మంది అభిమానాన్ని సంపాదించుకున్నారు. ప్రజలకు గుండెచప్పుడు అయ్యారు. పథకాల విషయానికి వస్తే ఆరోగ్యశ్రీ నుంచి 108 వరకు. ఫీజు రియంబర్స్మెంట్ నుంచి రుణమాఫీ వరకు.ఇలా చెప్పుకుంటూ పోతే చాలా పథకాలే ఉన్నాయని అన్నారు. ఆ మహా నాయకుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని... ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శమయ్యాయని,ప్రశంసలు సైతం అందుకున్నాయని అన్నారు. ఆ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆ అద్భుత మైన పథకాలను ఓసారి గుర్తు చేసుకుంటూ. ఆయన్ను కూడా స్మరించుకుందా మని అన్నారు. ఆయన ఆశయాలు నెరవేర్చుకోవాలి అంటే అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం



ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. తరువాత దేవరయాంజాల్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వలందాస్ మురళి గౌడ్,కం దాల రాము, మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి తిగ్గుళ్ళ మురళి గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మీనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నానిగల్ల హరిగోపాల్,మున్సిపల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ చిర్రబోయిన రామచందర్ యాదవ్, రామాలయం మాజీ ధర్మకర్త ఏల్లేంకి భారతమ్మ,మాజీ వార్డు సభ్యురాలు భీమిడి అక్షిత,మున్సిపల్ కాంగ్రెస్ ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి తిగ్గుళ్ల దర్శన్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షు లు సుతారిగూడెం దుర్గయ్య, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బాణాల జనార్ధన్ రెడ్డి,సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,గట్టు ప్రదీప్ కుమార్,కౌకుర్ లక్ష్మణ,మధుసూ ధన్ రెడ్డి,బాణాల భూపాల్ రెడ్డి,మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతల మనోహర్ రెడ్డి,వార్డుల కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగు బాలకృష్ణ,చింతల బల్వంత్ రెడ్డి,వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటే నరేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు కట్ట హర్ష రెడ్డి,తూంకుంట నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజానికి చెట్లు ఎంతో ముఖ్యం

● ఉదండపురం సత్యనారాయణ ● చెట్లు నాటడమే కాదు వాటిని రక్షించడం మనందరి బాధ్యత : లక్ష్మమ్మ స్మారక విద్యానికేతన్ ప్రిన్సిపల్ మహేష్ ● లక్ష్మమ్మ స్మారక విద్యానికేతన్, పాపారాయ విద్యాలయాల విద్యార్థుల వన మహోత్సవం ● మానవ మనుగడకు చెట్లే జీవనాధారమని ప్లకార్డులు ● చెట్లు నాటడం మనందరి బాధ్యతఅనే నినాదాలతో ర్యాలీ

మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 7) : మేడ్చల్ పట్టణంలోని లక్ష్మమ్మ స్మారక విద్యానికేతన్, పాపారాయ విద్యాలయాల విద్యార్థులు హరితహారం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మేడ్చల్ పట్టణంలోని పలు కూడళ్లలో ప్లకార్డులు పట్టుకొని మానవ మనుగడకు చెట్లే జీవనాధారం, చెట్లు నాటడం మనందరి బాధ్యత అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం లక్ష్మమ్మ స్మారక విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ మాట్లాడుతూ నేటి సమాజానికి చెట్లు ఎంతో ప్రాముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. అశోకుడు లాంటి వారే నాటి కాలంలో ఎన్నో చెట్లను నాటారని అవే ఇప్పుడు మనల్ని రక్షిస్తున్నాయని అన్నారు. నేటి వృక్షం రేపటి మహావృక్షంగా తయారవుతుందని తెలిపారు. ప్రభుత్వం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. చెట్లు నాటడమే కాకుండా వాటిని రక్షించడం కూడా మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. పాఠశాల స్థాయిలో



విద్యార్థుల చేత ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమార్ యాదవ్, సంతోష్ గౌడ్, పాఠశాల యాజమాన్యం రామేశ్వర్ రెడ్డి, నర్సింలు గౌడ్, ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి, ముల్క గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## నారపల్లి వైకుంఠదామం సందర్శించి, అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్కేసర్ రూరల్, మేజర్న్యూస్(జులై 08) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లిలో ఎల్ఆర్ఎస్ నిదులు దాదాపు 45లక్షలు, మున్సిపాలిటీ సాధారణ నిధులు 32లక్షలతో చేపడతున్న వైకుంఠ దామంలో వెయిటింగ్ హాల్, బర్నింగ్ ఛాంబర్లు, స్టోర్ రూమ్, స్నానపు గదులు తదితర అభివృద్ధి పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఏఈ మహిపాల్, కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్తో కలసి పరిశీలించారు. చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వైకుంధామంలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, అబ్బవతి స్వామి, మోటుపల్లి పాండు, వర్క్ ఇన్స్ఫెక్టర్ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# అంతా ఫోర్జరీలే...

కోట్లలో పంచాయతి సొమ్ము దోపిడీ

● కీసర పంచాయతి పరిధిలో 450 ఇండ్లకు దొంగ అనుమతులు, గత పాలకవర్గం చేసిన పెద్ద కుంభకోణం

● విచారణ చేసి దోషులను శిక్షించి ఆదాయాన్ని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సింగోజి నర్సింహ చారి



కీసర,మేజర్ న్యూస్:కీసర గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించి బధిలైన కార్యదర్శుల సంతకాలను గత పాలకవర్గం ఫోర్జరీ చేసిందంటూ సింగోజి నర్సింహచారి తీవ్ర ఆరోపణలు చేశారు. ఎల్.ఆర్.ఎస్ కట్టినవారికే అనుమతులు ఆన్లైన్ ద్వారా ఇవ్వాల్సి ఉన్న ఆ నిబంధనలను కీసర పంచాయతి తుంగలో తొకిందని ధ్వజమెత్తారు. సోమవారం కీసర గ్రామానికి చెందిన సింగోజి నర్సింహ చారి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కీసర పంచాయతీలో జరిగిన భవనాల అనుమతుల అక్రమాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కీసర గ్రామ పంచాయితీలో దాయరా రెవెన్యూ సర్వే నుంబర్ 196లో దాదాపుగా 100 ఇండ్లు నిర్మించారని ఆ ఇండ్ల నిర్మాణానికి కీసర గ్రామ పంచాయితీ నుండి ఏలాంటి అనుమతులు తీసుకోకుండా పాత కార్యదర్శిల డేట్స్ స్టాంపులను ఇండ్ల నిర్మాణదారులు తయారు చేశారని ఆరోపించారు. ఇండ్లకు ఇష్టానుసారంగా కార్యదర్శుల ఫోర్జరీ సంతకాలు పెట్టుకొని పర్మిషన్ కాగితాలు తయారు చేశారని అలాగే కీసర గ్రామ పంచాయితీ పరిధిలో దాదాపుగా 450 ఇండ్ల వరకు ఇలాంటి కాగితాలను అక్రమపద్ధతికి తెరలేపారన్నారు. గత పాలకవర్గం ఓ మూటగా ఏర్పడి బిల్డర్స్ తో కుమ్మకై గ్రామపంచాయితీకి రావాలసిన సొమ్ము ప్రక్క దారి పట్టించారన్నారు. 2019 నుండి 2024వరకు కీసరలో నిర్మించిన ఇండ్ల నిర్మాణాల అనుమతులపై విచారణ చేపట్టి అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

# మేయర్ తీరు మారాలి

డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 08): పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అక్రమాల వల్లే ఈ పరిస్థితి నెలకొందని నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మండిపడ్డారు. కూల్చివేతలపై డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలవురు కార్పొరేటర్లు అమర్సింగ్, భీంరెడ్డి నవీన్ రెడ్డి సుభాష్ నాయక్, కో-అప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు బోడిగే కృష్ణగౌడ్. ఈశ్వర్ రెడ్డి , కుర్ర శ్రీకాంత్ గౌడ్, పాశం బుచ్చియాదవ్, పప్పుల అంజిరెడ్డి, దర్గ సుధాకర్ రెడ్డి , చింతల నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. మేయర్ తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కార్పొరేష న్లో ని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అడ్డుపెట్టుకుని అక్రమంగా సీలింగ్ -ల్యాండ్లో వ్యాపారాలు చేస్తూ కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. నగరాన్ని దేశంలో నంబర్ వన్ చేశామంటూ గొప్పలకు పోవడం కాదు.. అవినీతిలో దేశంలోనే మేయర్ వెంకట్ రెడ్డి అగ్రస్థానంలో నిలుస్తారని విమర్శించారు. కూల్చివేతలపై మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేయించారంటూ మేయర్ ఆరోపణల్లో ఏ మాత్రం సత్యం లేదని, అధికారులు వారి పని చేశారని తేల్చిచెప్పారు. అనంతరం పర్వతపూర్ వద్ద కాంగ్రెస్ నాయకుడు దర్గ దయాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. సీలింగ్ భూమిని స్థానిక పేదలకు పంచాలని ప్రభుత్వాన్ని కోరారు. పర్వతాపూర్ చెందిన పలువురికి సీలింగ్ భూమిలో పట్టాలిచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ పట్టా సర్టిఫికేట్లు ఉన్న వారందరికీ ఇండ్లు కట్టుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటు గ్రామస్తులు దేశగోని రఘుపతిగౌడ్, మునికుంట్ల సహదేవ్ గౌడ్, దుబ్బాక వెంకటేష్ గౌడ్, దేశగోని జైహింద్ గౌడ్, కోల్తురు కుమార్. పాశంరాజు యాదవ్లు ఉన్నారు.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ధీనంగా మున్సిపల్ కార్మికుల బతుకులు

**– రూ.12 వేల జీతంతో నెట్టుకొస్తున్న వైనం – ఒక్క రోజు సెలవు తీసుకున్నా రూ.2 వేల కోత విధిస్తున్నారంటూ కార్మికుల ఆవేదన**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 08) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో సానిటేషన్ సిబ్బంది ఘోరమైన బ్రతుకులను గడుపుతున్నారు. చాలిచాలని జీతాలతో సిబ్బంది అగమ్యగోచరంగా జీవితాలను అనుభవిస్తున్నారు. నెలంతా కష్టపడితే రూ.12 వేల జీతంతో సరిపెట్టుకుంటున్నారు. ఆరోగ్యం బాగాలేకపోతే సెలవు తీసుకుంటే వచ్చే జీతంలో నుంచే రూ.వెయ్యి నుంచి రూ.2 వేల వరకు కోతలు విధిస్తున్నారు. కార్యాలయంలో కూర్చొని పని చేసే వారికి నాలుగు రోజులు సెలవులు ఇస్తారు. రోడ్లపై ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యర్థాలను ఎత్తే తమకు సెలవులు ఇవ్వకపోవడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై అధికారులను నిలదీస్తే దుర్భాషలాడుతూ దాడులకు సైతం దిగుతున్నారనంటూ ఆవేదన చెందుతున్నారు. నెలకు రూ.14 వేల జీతం వస్తుందని, అందులో నుంచి ఈఎస్ఐ, పీఎఫ్ పేరుతో రూ.2 వేలు కోతలు విధిస్తున్నారన్నారు. నెలంతా గలీజ్ పని చేస్తే రూ.12 వేలు వస్తుందని, గలీజ్ పని చేసే క్రమంలో సిబ్బందిని ఏదైనా అనారోగ్యం తలెత్తి సెలవు తీసుకుంటే వచ్చే చాలీచాలని జీతంలో నుంచి వేలకు వేలు జీతం కటింగ్ చేసి ఇస్తునానారని సిబ్బంది తమ గోడులు వెళ్లగక్కారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో తమ గోడు వినే వారే కరువయ్యారని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ మేరకు శానిటేషన్ సిబ్బంది మాట్లాడుతూ.. బీజేఎంసీలో అధికారులు తమపై వివక్ష చూపుతున్నారని అన్నారు. తామంతా నిరక్షరాశులమని దీని ఆసరాగా తీసుకొని ఉన్నత స్థాయి ఉద్యోగులు తమకు వచ్చే జీవితంలో ఏదో ఒక సాగు చూయించి ప్రతి నెల ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నుంచి రూ.2 వేల వరకు జీతం కటింగ్ చేసి ఇస్తున్నారని అన్నారు. అధికారుల అడుగులకు మడుగులు ఒత్తినవారికి చేతికి ఎంతో అంత ముట్ట చెబితే ఆ నెల జీతం పూర్తిగా వస్తుందని అన్నారు. కార్పోరేషన్ పరిశుభ్రంగా ఉండాలంటే తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రోడ్లపై ఉన్న చెత్తాచెదారాలతో పాటు జంతువుల కళేబరాలను, మలమూత్రాలను శుభ్రం చేస్తుంటామని అన్నారు. ఇంత ఘోరమైన పని చేస్తున్నప్పుడు తమకు నెలలో నాలుగు రోజులు సెలవులు ఇవ్వాల్సి ఉండగా, ఆ సెలవులు ఇవ్వకపోగా తమ ఆరోగ్యం బాగోలేక ఏదైనా ఒక రోజుల ఇంటి వద్ద ఉంటే తమకు వచ్చే జీతంలో నుంచి కటింగ్ చేయడం ఎంత వరకు సరైన పద్ధతిని నిలదీశారు. కార్పోరేషన్‌లో సానిటేషన్ సిబ్బందిపై జరుగుతున్న ఆకృత్యాలపై సీడీఎంఏ అధికారులు దృష్టి సారించి తమకు ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. ఇదిలా ఉంటే బీజేఎంసీలో ఇంటి పన్నులు మాత్రం మూడు రెట్లు పెంచారు.

# శ్రీ భావన ఋషి నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి



కాప్రా.మేజర్ న్యూస్ :శ్రీ భావన ఋషి నివాసితుల సంక్షేమ సంఘం. పద్మశాలి టౌన్‌షిప్, కాప్రా, కాలనీ వాసుల నూతన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం బ్యాలెట్ విధానం ద్వారా ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులుగా మాతూరు నరేంద్ర రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా నామాల సుగుణేష్, ఉపాధ్యక్షుడుగా కళ్ళెం రాము, కోశాధికారిగా సదానంద్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా భరత్ రాజ్, కార్యవర్గ సభ్యులుగా .లత,. ప్రసన్న కుమారి, పరమేష్, దీప ల ను ఎన్నుకున్నారు. ఎం కిషోర్ పై సుమారు 20 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి గెలుపొందారు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన అధ్యక్షుడు మాతూరు నరేంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి నామాల సుగుణేష్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యవర్గ సభ్యులు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# దశలవారీగా శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ ను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.సోమవారం హుడా ట్రేడ్ సెంటర్ లో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ూ% డివిజన్ లోని అన్ని కాలనీలలో, బస్తీల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ దశలవారిగా ప్రణాళిక బద్ధంగా డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నామని ఇందులో భాగంగా హుడా ట్రేడ్ సెంటర్ లోని సీసీ రోడ్డు ను ప్రారంభించామని తెలిపారు.హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయం అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయమని ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయానికి వస్తూ ఉంటారని వారందరి సౌకర్యార్థం,స్థానిక వాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నూతన సీసీ రోడ్డు ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.అనంతరం తారనగర్ సాయిబాబా టెంపుల్ కల్వర్ట్ రోడ్డులో నీరు నిల్వకుండ మరమ్మతులు చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.

# మెర్సిడెస్ బెంజ్ హెచ్ 1' ని ఇండియాలో 2 వ త్రైమాసిక అమ్మకాల ప్రకటన



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మెర్సిడెస్ బెంజ్ దాని ' ఎన్నడూ చూడని హెచ్ 1' ని ఇండియా లో 2 వ త్రైమాసిక అమ్మకాలలో ప్రకటించింది. ఇది దాని 6 కొత్త లాంచ్ లను హెచ్ 2 2024 లో ప్రవేశపెట్టింది. బీ ఈ వి దాని విస్తరించిన పాదముద్ర ని 60% అమ్మకాల ఎదుగుదల ని 5% కన్నా ఎక్కువ లోతు తో హెచ్ 1 2024 అమ్మకాలలో కొనసాగించింది. ?మెర్సిడెస్ బెంజ్ కొత్త ఈ క్యూ ఏ 250ం ని దాని ప్రపంచ బి ఈ వి యొక్క అత్యధిక అమ్మకాలతో లాంచ్ చేసింది. మెర్సిడెస్ బెంజ్ కొత్త ఈ క్యూ బి 350 4 ఎం ని 5 సీటర్ కాన్ఫిగరేషన్ లో భారత దేశంలో మొదటి సారు లాంచ్ చేసింది.ఈ క్యూ ఏ మరియు ఈ క్యూ బి 350 4 ఎం మెర్సిడెస్ బెంజ్ బ్యాటరీ ఎలెక్ట్రిక్ వెహికల్( బి ఈ వి) పోర్ట్ఫోలియో ని బలపరుస్తుంది."మెర్సిడెస్ బెంజ్ భరత మార్కెట్ లో దాని ఉత్పత్తుల మరియు సేవల మీద వినియోగదారులకు ఉన్న నమ్మకం వల్ల ఒక విలాసవంతమైన బ్రాండ్ గా నిలిచింది.కొత్త మరియు అప్డేట్ చేయబడిన ఉత్పత్తులు వినియోగదారుని అనుభవాన్ని రిటైల్, యాజమాన్య స్థాయిలో సులభతరం చేసాయి.ఇది సానుకూల వినియోగదారుల నమ్మకాలతో కలగలిసి ఉంది. ఇది మన అన్నాడు చెరగని హెచ్ 1 అమ్మకాల పనితీరు ని మెరుగుపరిచింది. ఈ రెండు బి ఈ వి ప్రమాణాలు బి ఈ వి యాజమాన్యాన్ని ఆకర్షణీయంగా. సౌకర్యంగా మరియు ఎక్కువ విలువని ని అందిస్తాయి.మా బీ ఈ బి రోడ్ మ్యాప్ అనేది ఇండియా కి ఒక గమ్యం వంటిది మరియు దీనిలో అతి విలువైన బి ఈ వి పోర్ట్ఫోలియో కూడా ఉంటుంది. ఇది ఈ క్యూ ఏ నుంచి మొదలవుతుంది. ఇది రాబోయే మ్యాబచ్ ఎస్ యు వి తో సంవత్సరం చివరకి ముగుస్తుంది."

# సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్. ఢిల్లీలో సౌరశక్తితో పనిచేసే ఈ .వి ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, ఈ .వి ఛార్జర్‌లు మరియు సోలార్ సొల్యూషన్‌ల తయారీలో అగ్రగామిగా ఉంది, భారత దేశం యొక్క అపెక్స్ సోలార్ ఆర్గనైజేషన్, నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఢిల్లీ యొక్క మొట్టమొదటి గ్రిడ్-కనెక్ట్ చేయబడిన సోలార్-పవర్డ్ ఈ .వి ఛార్జింగ్ కార్‌పోర్ట్‌ను ప్రారంభించింది. హౌజ్ ఖాస్ విలేజ్ పార్కింగ్ స్టేషన్‌లో పైలట్ ప్రాజెక్ట్‌గా స్థాపించబడిన ఈ సౌరశక్తితో పనిచేసే ఈ.వి ఛార్జింగ్ కార్‌పోర్ట్, స్థిరమైన శక్తి మరియు ఎలక్ట్రిక్ వాహనాల మౌలిక సదుపాయాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. కార్‌పోర్ట్‌ను స్థాపించడానికి ఉపయోగించే సోలార్ ప్యానెల్‌లు మరియు ఈ .వి ఛార్జర్‌లను సర్వోటెక్ తయారు చేసింది, రూపొందించింది మరియు ప్రారంభించింది. అదనంగా, కార్‌పోర్ట్ కోసం మొత్తం మౌలిక సదుపాయాల రూపకల్పన మరియు అమలుకు సర్వోటెక్ బాధ్యత వహిస్తుంది. శ్రీ రామన్ భాటియా (సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మరియు ఏం .డి . అమర్జీత్ సింగ్ సమక్షంలో సౌరశక్తితో నడిచే ఈ.వి ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఈ కార్యక్రమానికి భారతదేశం మరియు భూటాన్‌లోని జర్మన్ రాయబారి డాక్టర్ ఫిలిప్ అకెర్‌మాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. , యమునా పవర్ లిమిటెడ్) సి. ఈ.వో. చింతన్ షా, (ప్రిన్సిపల్ అడ్వైజర్, ఎన్.ఎస్. ఈ .ఎఫ్.ఐ మరియు ఎన్.ఎస్. ఈ . ఎఫ్.ఐ. సి . ఈ.వో (సి. ఈ .వో ) సుబ్రమణ్యం. ఈ కార్యక్రమం మరియు మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ సహకారంతో నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( మరియు బుండెస్‌వర్‌బ్యాండ్ సోలార్ విస్ట్ మధ్య సహకారం. సౌరశక్తితో పనిచేసే %జుఎ% ఛార్జింగ్ కార్‌పోర్ట్ %ఖవూ% ప్రాజెక్ట్ ఫ్రేమ్‌వర్క్ క్రింద స్థాపించబడింది. బిజినెస్ ఆపరేటర్‌ల కోసం లాస్ట్-మైల్ డెలివరీ వాహనాలను ఎలక్ట్రిక్ ఫ్లీట్‌తో భర్తీ చేయాలనే లక్ష్యంతో కొత్త వ్యాపార నమూనాను పరిచయం చేసింది. ఈ సిస్టమ్ రెండు మరియు నాలుగు చక్రాల వాహనాలకు గంటలోపు వేగంగా ఛార్జింగ్‌ని అనుమతిస్తుంది, అంతర్-నగరం మరియు పరిమిత ప్రదేశాలలో సమర్థవంతమైన డెలివరీ సేవలను సులభతరం చేస్తుంది.

# కొండాపూర్ గీతాంజలి ది గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా వనమహోత్సవ వేడుకలు





కొండాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం సందర్భంగా కొండాపూర్ గీతాంజలి ది గ్లోబల్ స్కూల్ లో వన మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులు 'పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు " అంటూ పాఠశాల నుండి బయలు దేరి కొండాపూర్ పలు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాల డైరెక్టర్ డివిఎన్ రావు ,ప్రిన్సిపాల్ నజ్మా జహేర స్కూల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం మాట్లాడుతూ మానవాళికి అటవీ సంపద ఎంతో అవసరం వుందని వృక్షో రక్షిత రక్షిత: మొక్కలను పెట్టి మనం వాటిని సంరక్షిస్తే అవి మనల్ని సంరక్షిస్తాయని అన్నారు. దీంతో ఆరోగ్యం బాగావుండాలంటే మొక్కలకు ఎంతో ప్రాధాన్యత వుందని, ప్రతి ఒక్కరూ కూడా తన ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షణ చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ ఆర్ట్స్ 'బోనాల జాతర'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తెలంగాణ బోనాల జాతర సాంస్కృతిక వేడుకను రవీంద్రభారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వైభవంగా నిర్వహించింది.వ్యవస్థాపక అధ్యక్షురాలు లలితారావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కవిత, శ్వేతప్రియ, కరుణశ్రీ, దుర్గాభవాని, నవీన్,సంపత్, సంజయ్,కనకదుర్గ, విష్ణుప్రియ, డా.రమాదేవి, విజయలక్ష్మి, లక్ష్మీసుచరిత, రుక్మిణి పద్మావతి,సింధూరి దేవి, సౌమ్య, సరితాప్రవీణ్, వెంకటదుర్గ -నృత్యగురువులను, వారి శిష్యులను సత్కరించారు. బాలల సాంస్కృతిక ప్రదర్శన విశేషంగా అలరించింది.రవీంద్రభారతిలో పండుగ శోభను తెచ్చింది.కోలేటి దామోదర్‌గుప్త (పోలీస్ హౌసింగ్‌బోర్డు పూర్వ ఛైర్మెన్) ముఖ్యఅతిథిగా విచ్చేసి బాలలను , గురువులను అభినందించారు. రాగిణి ,కరాటే కళ్యాణి ,దైవజ్ఞశర్మ,డా.ప్రసన్నారాణి అతిథులుగా పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ జయంతి సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ కర్మన్ఘాట్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ప్రాథమిక పాఠశాలలో స్కూల్ పిల్లలకు పండ్లు పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వై ఎస్ ర్ సేవలను కొని ఆడారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయిలకొండ సునీల్ కుమార్, చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏపూరి బద్రీనాథ్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి తోకటి కిరణ్ కుమార్ కసిరెడ్డి ప్రతాపరెడ్డి, ఎరుకల విశ్వనాథ్ గౌడ్ జంగయ్య గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ ఎల్బీనగర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ తిరుపతి పరమేశ్వర సాగర్ భార్గవ్ చారి రాయవరం యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారాం యాదవ్ కోయిలకొండ సాయినాథ్ మరియు మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది.